ప్రభాత సమాచారం
https: epaper.prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ శనివారం | 25 ఏప్రిల్ 2026 | ■ 14 పేజీలు

10





# వారాలు గడిచినా దొరకని ఆచూకీ

- గల్లంతైన వ్యక్తి కోసం గోదావరి తీరంలో డాగ్ స్క్వాడ్, డ్రోన్ కెమెరాలతో పోలీసుల ముమ్మర గాలింపు
- ఈ నెల 16 నుండి కనిపించకుండాపోయిన నాగసముద్రం వాసి గూడ మల్లేష్
- సీఐ రమణమూర్తి ఆధ్వర్యంలో 200 మంది గ్రామస్తులతో కలిసి విస్తృత గాలింపు చర్యలు

# అడుగంటిన వాగులు



12

- గోదారి.. ఎడారి.. తడికి తండ్లాట
- ఎండలు ముదరడంతో ఎండుతున్న పంటలు
- సాగు నీటికి అరిగోస పడుతున్న అన్నదాతలు
- పంటలను కాపాడుకోవడానికి రైతుల గోస
- పిచ్చిమొక్కలతో నిండిన కాలువలు, తూములు
- పని చేయని వ్యవసాయ బోర్లు..
- స్వచ్ఛందంగా డబ్బులు వేసుకొని నీటి కోసం కాలువలు తవ్వుకుంటున్న రైతులు
- పంటలకు సరిపడా నీళ్లు అందక పశువులకు గ్రాసంగా మారుతున్న పంటలు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా సాగునీటి కష్టాలు మొదలయ్యాయి. వేసవి ఎండలు దంచికొడుతుండడంతో సాగుకు నీరు అందక పంటలు వట్టిపోతున్నాయి. నిన్న మొన్నటి వరకు నిండుకుండలా ప్రవహించిన గోదావరి.. ప్రస్తుతం నీళ్లు లేక వట్టిపోయింది. దీంతో పంటలకు నీరు అందించేందుకు రైతులు అవస్థలు పడుతున్నారు. మంచిర్యాల జిల్లాలో గోదావరి పక్కనే ఉన్న సీతారాంపల్లి, తాళ్లపల్లి గ్రామాల రైతులు సాగు నీటి కోసం భగీరథయత్నం చేస్తున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌కు దిగువన ఉన్న సుందిళ్ల బ్యారేజ్‌లో నీళ్లు ఆపితే.. మంచిర్యాల గోదావరి నిండు కండులా ఉండేది. దీంతో సీతారాంపల్లి, తాళ్లపల్లి గ్రామాల్లో దాదాపు కొన్ని వందల ఎకరాలకు సాగునీరు అందేది. ఎక్కడో మేడిగడ్డ కుంగిందని సుందిళ్లలోనూ నీళ్లను ఆపకుండా దిగువకు వదిలేస్తుండడంతో రెండేళ్లుగా మంచిర్యాల గోదావరిలో నీరు లేకుండా పోయింది. దీంతో ఎల్లంపల్లి నుంచి పాయలా వచ్చే కొద్దిపాటి నీటిని ఒడిసిపట్టి పంటలను కాడుకునేందుకు రైతులు నడుంబిగించారు.

## వడ్డీ వ్యాపారులపై ఉక్కుపాదం



- జిల్లా వ్యాప్తంగా పోలీసుల మెరుపు దాడులు
- 45 ప్రత్యేక బృందాలతో ఏకకాలంలో తనిఖీలు..
- అధిక వడ్డీలతో వేధిస్తున్న 15 మందిపై కేసులు నమోదు
- అధిక వడ్డీల పేరుతో వేధిస్తే లేదని ఎస్పీ అఖిల్ మహాజన్

2



అమాయక ప్రజలు, రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని, అధిక వడ్డీల పేరుతో వారిని పీడిస్తున్న వడ్డీ వ్యాపారులపై ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కొరడా ఝుళిపించారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా 16 మండలాల్లో 45 ప్రత్యేక పోలీసు బృందాలు ఏకకాలంలో వంద మందికిపైగా వడ్డీ వ్యాపారుల నివాసాలు, కార్యాలయాలపై దాడులు నిర్వహించాయి. 7 మండలాల పరిధిలోని 15 పోలీస్ స్టేషన్‌లలో 15 కేసులు నమోదయ్యాయి.

## నైపుణ్యంతోనే యువతకు ఉజ్వల భవిష్యత్



## పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న ప్రజా ప్రభుత్వం

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- ఉట్నూర్‌లో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



వివరాలు 14లో



## అంధకార గూడెంలో వెలుగుల పండుగ

- జిల్లా పోలీసుల బాసటతో మురిసిన ఆదివాసీలు
- చీకటిలో మగ్గుతున్న 'జైతుపటేల్ గూడ'కు బాసటగా నిలిచిన పోలీసులు
- గూడెంలోలో 22 నూతన విద్యుత్ దీపాల ఏర్పాటు
- 3 కిలోమీటర్ల మేర రోడ్డుతో రవాణ సౌకర్యం
- ఎస్పీ అఖిల్ మహాజన్ మార్గదర్శకత్వంలో పోలీస్ శాఖ వినూత్న కార్యక్రమం
- పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన స్థానిక గిరిజనులు

- ప్రత్యేక కథనం 8లో

13



## హోరెత్తిన ఆర్టీసీ నిరసన

- ఆదిలాబాద్‌లో ఉద్రిక్తత పరిస్థితి.. ■ మూడో రోజుకు చేరిన సమ్మె
- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కార్మికుల డిమాండ్
- డిపో ఎదుట పెల్లుబికిన నిరసన ■ నిరసనకారులపై పోలీసుల ఆంక్షలు
- ఆర్టీసీ డ్రైవర్ ఆత్మబలిదానంపై కార్మికులు, ప్రజా సంఘాల నివాళి
- బాధిత కుటుంబానికి రూ. కోటి ఎక్స్‌గ్రేషియా కోసం డిమాండ్

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్న డిమాండ్‌తో ఆర్టీసీ జేఏసీ చేపట్టిన సమ్మె మూడో రోజుకు చేరుకుంది. శుక్రవారం ఆదిలాబాద్ బస్టాండ్ నుండి పట్టణ ప్రధాన వీధుల గుండా కార్మికులుర్యాలీ నిర్వహించి, డిపో ఎదుట ధర్నా చేపట్టారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, పీఆర్సీ అమలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత, పెండింగ్ బకాయిల చెల్లింపు వంటి సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని నినాదాలు చేశారు.



# వడ్డీ రాయుళ్లపై పోలీసు కొరడా

- జిల్లా వ్యాప్తంగా పోలీసుల మెరుపు దాడులు
- 15 పోలీస్ స్టేషన్ల పరిధిలో 45 ప్రత్యేక బృందాలతో ఏకకాలంలో తనిఖీలు
- అధిక వడ్డీలతో వేధిస్తున్న 15 మంది వడ్డీ వ్యాపారులపై కేసులు నమోదు..
- భారీగా పత్రాల స్వాధీనం
- దాడుల్లో ప్రామిసరీ నోట్లు, భూమి తాకట్టు పత్రాలు, చెక్కులు, బాండ్ పేపర్లు సీజ్.
- అధిక వడ్డీల పేరుతో అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఎస్పీ అఖిల్ మహాజన్ స్పష్టం



**ఆదిలాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం):** అమాయక ప్రజలు, రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని, అధిక వడ్డీల పేరుతో వారిని ఆర్థికంగా పీడిస్తున్న వడ్డీ వ్యాపారులపై ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కొరడా ఝుళిపించారు. గురువారం జిల్లావ్యాప్తంగా 16 మండలాల్లో 45 ప్రత్యేక పోలీసు బృందాలు ఏకకాలంలో వంద మందికి పైగా వడ్డీ వ్యాపారుల నివాసాలు, కార్యాలయాలపై ఆకస్మిక దాడులు నిర్వహించాయి. ఈ దాడుల్లో 7 మండలాల పరిధిలోని 15 పోలీస్ స్టేషన్లలో మొత్తం 15 కేసులు నమోదయ్యాయి. వ్యవసాయ భూములను తాకట్టు పెట్టుకోవడం, అప్పులు తీర్చలేకపోతే ఆ భూములను తమ పేర్లపై రాయించుకోవడం వంటి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. దాడుల్లో భాగంగా వడ్డీ వ్యాపారుల వద్ద ఉన్న ప్రామిసరీ నోట్లు, బాండ్ పేపర్లు, చెక్కుబుక్కులు, ఖాళీ స్టాంప్ పేపర్లు, సేల్ డీడ్లు పాస్‌బుక్కులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.. ప్రజలను మోసం చేసే అక్రమార్కుల ఆట కట్టిస్తామని, అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపే దిశగా జిల్లా పోలీస్ యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. అధిక వడ్డీలకు అప్పులిచ్చి ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆదిలాబాద్ టూ టౌన్: ఒక కేసు నిందితుడు నాయిని సుదర్శన్, ఖుర్షీద్ నగర్, తలమడుగు మండలంలో రెండు కేసులు (నిందితులు: కటకం రాజు, శ్రీనివాస్ - దేవాపూర్), మావల మండలంలో రెండు కేసులు (నిందితులు: కుంటి లింగన్న - 170 కాలనీ, దుర్గారెడ్డి - మావల), నేరడిగొండ మండలంలో మూడు కేసులు (నిందితులు: గంగారెడ్డి - తేజాపూర్, శ్రీనివాస్, జుంబేరాత్ రాహుల్ నేరడిగొండ), తాంసి మండలంలో రెండు కేసులు ఉప్లంచి నగేష్, ఉప్లంచి గంభీర్ కప్పర్ల, ఇచ్చోడ మండలంలో నాలుగు కేసులు గౌతి సుందర్ సింగ్, గిట్టే మారుతి, కదమ్ సుదర్శన్, కదమ్ సాయి కృష్ణ సిద్ధాంత్, గుడిహత్నూర్ మండలంలో ఒక కేసు దహాలే పవన్ -మన్నూరు నమోదైంది. ప్రజలను మోసం చేసే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని, అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపే దిశగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తోందని ఎస్పీ తెలిపారు. అధిక వడ్డీల పేరుతో ప్రజలను వేధించే వడ్డీ వ్యాపారులు తమ అక్రమాలను మానుకోవాలని హెచ్చరించారు.



## వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడంపై హర్షం

**సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్‌కు కృతజ్ఞతలు తెలిపిన జన్నారం మండల వర్తక సంఘం ప్రతినిధులు**

**జన్నారం, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం):** వాసవి మాత జయంతిని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడంపై జన్నారం మండల వర్తక సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు వర్తక సంఘం అధ్యక్షులు వొజ్జల వామన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి జక్కు రమేష్, కోశాధికారి శివరామకృష్ణలు సంయుక్తంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించడం ఆర్యవైశ్యుల చిరకాల వాంఛ అని, ప్రభుత్వ నిర్ణయం తమ సమాజానికి ఎంతో గౌరవాన్ని కల్పించిందని పేర్కొన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్, మంత్రులకు వారు ధన్యవాదాలు తెలిపారు. అలాగే, ఈ ప్రక్రియలో విశేష కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్, ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ ట్రస్టులను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకే అక్రిడిటేషన్లు

- మీడియా కమిటీకి కలెక్టర్ దిశానిర్దేశం
- మీడియా ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలి



**మంచిర్యాల, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)** మీడియా సంస్థలు ప్రజలందరికీ వాస్తవాలు తెలిసేలా వార్తలు ప్రచురించాలని జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా పౌర సంబంధాల అధికారి, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ కన్వీనర్ మాదంశెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దినపత్రికలు, న్యూస్ చానళ్లు ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలని తెలిపారు. 2026-28 సంవత్సరాలకు గాను ప్రభుత్వ ఉత్తర్వులు 252, ఆర్.టి. 103 ప్రకారం అర్హత గల వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీ చేయడంలో కమిటీ ప్రభుత్వ ఉత్తర్వుల మార్గదర్శకాలను పాటించాలని తెలిపారు. సరైన గుర్తింపు, అర్హత లేనివారు పాత్రికేయులుగా చలామణి కావడంతో అసలైన పాత్రికేయులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అక్రిడిటేషన్ కోసం ఆన్‌లైన్‌లో అందిన దరఖాస్తులను కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హత గల వారిని ఎంపిక చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు అల్లువెల్లి రమేష్ రెడ్డి, గొల్లపల్లి సిద్ధార్థ, పార్వతి సురేష్ కుమార్, డేగ సత్యనారాయణ, మొహమ్మద్ ఇమాద్ ఉద్దీన్, రూపిరెడ్డి ప్రకాష్ రెడ్డి, అయినంపూడి నవీన్ కుమార్, గొల్లన నరేష్, బెక్కం సదానందం, మొదంపురం సంతోష్, జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ సిబ్బంది కొల్లూరి సంపత్ కుమార్, జి.రవితేజ, మంత్రి సునీల్ కుమార్ పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో రక్తదానం

**నిర్మల్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్ పేట్ కాలనీకి చెందిన బోనగిరి శ్రీనివాస్ అనే వ్యక్తి రక్తహీనతతో బాధపడుతూ, ఏ పాజిటివ్ రక్తం కోసం ఎదురుచూస్తున్నాడు. బ్లడ్ బ్యాంకులో రక్తం అందుబాటులో లేకపోవడంతో, శ్రీ ధర్మశాస్త్ర వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఈ విషయం తెలుసుకున్నారు. వెంటనే స్పందించిన మంజులాపూర్ కు చెందిన తుల ప్రణయ్ అనే యువకుడు ముందుకు వచ్చి రక్తదానం చేసి, శ్రీనివాస్ ప్రాణాలను కాపాడి తన ఉదారతను చాటుకున్నాడు.



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**బోథ్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం):** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేంద్ర స్పష్టం చేశారు. శుక్రవారం బజార్‌హత్నూర్ మండలంలోని జాతర గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద లబ్ధిదారులు నిర్మించుకున్న నూతన గృహాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గజేంద్ర మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కలను నిజం చేస్తోందని, అర్హత గల వారందరికీ దశలవారీగా ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. లబ్ధిదారులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పారదర్శకంగా పంపిణీ చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాండురంగ, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు మడాయి సుజాత, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శనగలు, జొన్నలు కొనుగోలు చేయాలి

**ఆదిలాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)** రాష్ట్ర వ్యాప్తంగా, ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లా రైతులు కష్టపడి పండించిన శనగలు, జొన్నలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని బీజేఎల్పీ ఉపనేత, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు లేఖ రాసి విజ్ఞప్తి చేశారు. రైతులు పంటలు పండించినా కనీస మద్దతు ధర అందక తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా వెంటనే సేకరణ జరగకపోతే అన్నదాతలు మరింత ఆర్థిక కష్టాల్లో పడతారని హెచ్చరించారు. మార్కెట్లో శనగలు, జొన్నలకు సరైన ధర లేకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కోరారు. రైతు సంక్షేమం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బీజేఎల్పీ పార్టీ రైతుల పక్షాన పోరాటం చేస్తుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ హెచ్చరించారు.

# ఉపాధి హామీ పని వేళలను తగ్గించాలని కూలీల విన్నపం

**బోథ్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం):** వేసవి ఎండలు మండుతుండటంతో ఉపాధి హామీ పనులకు వెళ్తున్న కూలీలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పని సమయంలో ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో, పని వేళలను నాలుగు గంటల నుండి మూడు గంటలకు తగ్గించాలని వారు అధికారులను కోరారు. మండలంలోని జీడిపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్డీఓ) రాథోడ్ రవీందర్, ఎంపీడీఓ రమేష్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలు ఎండల తీవ్రతను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పని గంటలను తగ్గించాలని విన్నవించారు. దీనిపై స్పందించిన అధికారులు, వేసవిని దృష్టిలో ఉంచుకుని ఉదయం 6 గంటలకే పనులు ప్రారంభించి, మధ్యాహ్నం ఎండ పెరగకముందే పనులు పూర్తి చేసుకోవాలని కూలీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి అంజయ్య, ఈసీ మధుకర్, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.





## ఎంచుకున్న రంగంలో
# నైపుణ్యతే విజయానికి సోపానం

- యువతకు కలెక్టర్ కుమార్ దీపక్ దిశానిర్దేశం
- నైపుణ్యత సాధిస్తేనే ప్రైవేట్ రంగంలో రాణించవచ్చు
- అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో సాంకేతిక విద్య..
- జర్మనీ వంటి దేశాల్లో ఉన్న ఉపాధి అవకాశాలు
- నిరుద్యోగుల కోసం ప్రత్యేక జాబ్ మేళాల నిర్వహణ



**మంచిర్యాల, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

నిరుద్యోగ యువత తాను ఎంచుకున్న రంగంలో ఏకాగ్రతతో నైపుణ్యత సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో సంక్షేమ వారంలో భాగంగా షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ యువతకు ఏర్పాటుచేసిన నైపుణ్యాభివృద్ధి, కెరీర్ పై అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, ఎ టి సి ప్రిన్సిపాళ్లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత తాము ఎంచుకున్న రంగాలలో ఏకాగ్రతతో నైపుణ్యత సాధించి జీవితంలో స్థిరపడాలని తెలిపారు. వృత్తి విద్య కోర్టులలో ఆధునిక సాంకేతికతను అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా ప్రభుత్వం అందిస్తుందని, ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తాము ఎంచుకున్న కోర్సులను ఏకాగ్రతతో నేర్చుకోవాలని, తరగతులకు తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగరంగంలో రాణించాలంటే నైపుణ్యత తప్పనిసరి అని, మనం నేర్చుకునే ప్రతి అంశం మనం చేస్తున్న పనిలో ఉపయోగపడుతుందని తెలిపారు. ఎంచుకున్న సబ్జెక్టులో పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. జర్మన్ దేశంలో ఎలక్ట్రీషియన్, డ్రైవర్, నర్సింగ్ రంగాలకు అవసరం ఉందని ఉందని, నైపుణ్యత గల వారిని ఎంపిక చేసి జర్మన్ భాషను నేర్పించి ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. విదేశాలలో వస్తున్న అవకాశాలకు నైపుణ్యత, అనుభవం తప్పనిసరిగా ఉండాలని, కోర్సు అనంతరం అప్రెంటిస్ షిప్ ద్వారా మరింత నైపుణ్యత నేర్చుకోవాలని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు జాబ్ మేళాలు నిర్వహించి అవకాశం ఉన్న చోట ఉద్యోగం కల్పించడం జరుగుతుందని, యువత తాము ఎంచుకున్న కోర్సును ఏకాగ్రతతో నేర్చుకుని, నైపుణ్యత సాధించినట్లయితే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత రైతుల భూములకు సాగునీటి సౌకర్యం కల్పించాలి

- మంత్రిని కోరిన మాజీ ఎంపీ సోయం బాబూరావు, నాయకులు
- ఎస్సీ కార్పొరేషన్ భూములకు పంపుసెట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి
- మరిన్ని యూనిట్ల కేటాయింపుతో పాటు ప్రతి మండల కేంద్రంలో అంబేద్కర్ భవనాల నిర్మాణం చేపట్టాలి
- మంత్రికి వినతి పత్రం అందజేసిన మాజీ డిసిసి అధ్యక్షులు అడ్డి భోజరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జె. రాజు



**బోథ్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం):**

ఆదిలాబాద్ జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కేటాయించిన భూములను సాగు చేసుకుంటున్న దళిత రైతులకు తక్షణమే సాగునీటి సౌకర్యాలు కల్పించాలని మాజీ ఎంపీ సోయం బాబూరావు, మాజీ డిసిసి అధ్యక్షులు అడ్డి భోజరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు రాష్ట్ర మంత్రిని కలిసి ప్రత్యేకంగా వినతి ఎత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం దళిత కుటుంబాల ఆర్థికాభివృద్ధి కోసం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూములను కేటాయించిందని, అయితే సరైన సాగునీటి వసతి లేక ఆ భూములు సాగుకు నోచుకోవడం లేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఈ భూములకు అవసరమైన పంపుసెట్లను మంజూరు చేసి, రైతులు పంటలు పండించుకునేలా చేయూతనివ్వాలని వారు కోరారు. జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మరిన్ని ఆర్థిక యూనిట్లను మంజూరు చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు, జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో అంబేద్కర్ భవనాలను నిర్మించాలని, దళిత వర్గాల సాంస్కృతిక మరియు సామాజిక అవసరాలకు వీటిని అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ సమస్యలన్నింటినీ సానుకూలంగా పరిశీలించి, వెంటనే చర్యలు తీసుకోవాలని వారు మంత్రిని కోరారు.



### డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్యకు
# ప్రభుత్వానిదే బాధ్యత

- విప్లవ కార్మిక సంఘాల మండిపాటు
- ఆర్టీసీ కార్మికుల 32 డిమాండ్లను విస్మరించడమే ఆత్మహత్యలకు కారణం...
- గత ప్రభుత్వ వైఖరినే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని విమర్శ
- సమ్మె సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వానికి హెచ్చరిక...

**బెల్లంపల్లి, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం):**

ఆర్టీసీ డ్రైవర్ కోలా శంకర్ గౌడ్ ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని విప్లవ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం బెల్లంపల్లిలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, కార్మికులు తమ 32 డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సమ్మె నోటీసు ఇచ్చినా, ప్రభుత్వం స్పందించకపోవడం వల్లే ఈ దుస్థితి దాపురించిందని ఆరోపించారు. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించకుండా, ప్రభుత్వం సమ్మెను సాగదీయడం వల్ల కార్మికులు తీవ్ర అసహనానికి, మానసిక వేదనకు లోనవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా ఆర్టీసీ సమ్మె సమయంలో నిర్లక్ష్యం వహించడం వల్ల 32 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధమైన విధానాలను అనుసరిస్తూ కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతోందని నాయకులు విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని, సమ్మెను ముగించేలా కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. ఇలాంటి ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కావని, కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడకుండా, ఉద్యమ స్ఫూర్తితో హక్కుల సాధన కోసం పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గనికార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మహేందర్, శంకర్, ఎం.పోశమల్లు, బెల్లంపల్లి బాధ్యులు అడ్డూరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పైప్ లైన్ పనులకు భూమి పూజ

**సిర్పూర్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు సహకారంతో పైప్ లైన్ నిర్మాణ పనులకు మంజూరైన నిధులతో పనులు చేపట్టడానికి శుక్రవారం మహాగామ్ పంచాయతీ కేంద్రంలో సర్పంచ్ సెడమకి జానే రావు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పైప్ లైన్ నిర్మాణ పనులకు మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు సహకారంతో నిధులు మంజూరు కావడం ఎంతో సంతోషకరమని అన్నారు. పైప్ లైన్ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. ఈ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో దనోరా సర్పంచ్ మెస్రం స్పందన భూపతి, మహాగాం ఉపసర్పంచ్ ఆత్రం భీమ్రావు, వార్డు సభ్యులు మెస్రం శ్రీరామ్, మడావి దురునాథ్, మహాగం రాయి సెంటర్ సర్మిడి ఆత్రం ఆనంద్ రావు, పీఠాధిపతి మెస్రం కైలాస్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులు, చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**సఖీ వన్ స్టాప్ సెంటర్ సేవలు,**
**మాతా శిశు సంక్షేమ పథకాలపై వివరణ**
**సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ చేరవేయాలి**



**బోథ్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం):**

మండల కేంద్రంలో '99 రోజుల ప్రణాళిక'లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో బోథ్ సర్పంచ్ అన్నపూర్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న సేవలను మరింత బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు. కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం, ఆరోగ్య భద్రత సేవలు అట్టడుగు వర్గాలకు సకాలంలో చేరాలని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత నిపుణులు నిఖిలేశ్వర్ రెడ్డి పాల్గొని, మాతా శిశు సంక్షేమ పథకాల గురించి సవివరంగా వివరించారు. ప్రభుత్వ పథకాల ద్వారా మహిళలు, చిన్నారులు ఎలా లబ్ధిపొందాలో ఆయన అవగాహన కల్పించారు. అలాగే, మహిళా రక్షణ మరియు భద్రత కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న 'సఖీ వన్ స్టాప్ సెంటర్' సేవల పనితీరును మహిళలకు తెలియజేశారు. ఈ సదస్సులో ఎంపీడీఓ రాజ్ కుమార్, అంగన్‌వాడీ సూపర్వైజర్ మౌనిక, పంచాయతీ ఈవో అంజయ్య, ఉపాధ్యాయురాలు సుమలత, అంగన్‌వాడీ టీచర్లు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సేవలు అభినందనీయం



**బోథ్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం):**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్యం, సామాజిక మార్పు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సేవలు వెలకట్టలేనివని ధన్నూర్ గ్రామ సర్పంచ్ ఎల్మా రోహిణి వినోద్ రెడ్డి కొనియాడారు. శుక్రవారం మండలంలోని ధన్నూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అంగన్‌వాడీ, ఆశా వర్కర్లను సర్పంచ్‌తో పాటు గ్రామ కార్యదర్శి శిరీష, వార్డు సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, మహిళలు మరియు చిన్నారుల సంక్షేమం, ఆరోగ్య భద్రత విషయంలో అంగన్‌వాడీ సిబ్బంది చూపుతున్న చొరవ అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా సమాజంలో మూలాలను తాకుతున్న బాల్య వివాహాలను అరికట్టడంలో వీరు పోషిస్తున్న పాత్ర ఎంతో కీలకమని, వీరి నిరంతర కృషి వల్లే గ్రామంలో సానుకూల మార్పులు వస్తున్నాయని చెప్పారు.

# గంజాయి రహిత జిల్లా లక్ష్యం




- ఆదిలాబాద్‌లో పోలీసుల ఉక్కుపాదం
- జిల్లా వ్యాప్తంగా రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లపై అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు
- 60 మందిని తనిఖీ చేసిన పోలీసులు..
- 15 కేసుల నమోదు
- గంజాయి బారిన పడిన వారికి డీ-అడిక్షన్ సెంటర్ల ద్వారా పునరావాసం
- అత్యాధునిక డ్రగ్ టెస్టింగ్ కిట్లతో నిరంతర నిఘా



**ఆదిలాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం):** ఆదిలాబాద్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పోలీసు శాఖ అడుగులు వేస్తోంది. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు, మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఇందులో భాగంగా గత రాత్రి జిల్లా వ్యాప్తంగా రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లను లక్ష్యంగా చేసుకుని పోలీసులు ప్రత్యేక గంజాయి తనిఖీలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి రవాణా, వినియోగం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలలో గతంలో నమోదైన వ్యక్తులపై పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఉంచింది. ఇందులో భాగంగా రాత్రి వేళల్లో ప్రధానంగా రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్ల నివాసాలు, వారు తిరిగే ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. మొత్తం 60 మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని పరీక్షించగా, వీరిలో 15 మంది గంజాయి సేవించినట్లు నిర్ధారణ అయింది. వెంటనే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, “గంజాయి వినియోగం కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా, కుటుంబం మరియు సమాజంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతుంది. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. గంజాయి బారిన పడి, దానికి బానిసలైన వారిని తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడానికి డి-అడిక్షన్ సెంటర్ల ద్వారా చికిత్స అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం. కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి తమ వారిని పునరావాస కేంద్రాలకు పంపిస్తే, పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుంది” అని తెలిపారు. జిల్లాలో గంజాయి వ్యాపారం, రవాణా, వినియోగం వంటి ఏ చిన్న సమాచారం తెలిసినా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. ఇప్పటికే గంజాయి కేసులలో ప్రమేయం ఉన్న వ్యక్తులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందకుండా సిఫార్సు చేయడం జరిగిందని గుర్తు చేశారు. తనిఖీలను మరింత పటిష్టం చేసేందుకు జిల్లా వ్యాప్తంగా 25 అధునాతన గంజాయి పరీక్ష కిట్లను వినియోగిస్తున్నా మని, దీనివల్ల తక్షణమే అక్రమ కార్యకలాపాలను గుర్తించే అవకాశం ఉందని ఆయన వివరించారు. ప్రజలు ఎవరైనా మోసగాళ్ల చేతిలో మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అక్రమ మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి పౌరుడు పోలీసులకు సహకరించాలని కోరారు.

# విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటాం

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత





**జైనూర్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)** అనారోగ్యంతో మృతి చెందిన విద్యార్థిని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. శుక్రవారం జిల్లాలోని సిర్పూర్ - యు మండలం బాబ్జిగూడ గ్రామాన్ని సందర్శించి ఇటీవల మహాగాం బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని కె. గంగుబాయి అనారోగ్యంతో మరణించినందున విద్యార్థిని తల్లిదండ్రులు జంగుభాయి, సోమ్ రావు లను వారి ఇంటికి వెళ్లి పరామర్శించి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థిని కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు చర్యలు తీసుకుంటామని, నెలకు సరిపడే నిత్యావసర సరుకులను అందించి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని తెలిపారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మృతి చెందడం బాధాకరమని, కుటుంబంలోని ముగ్గురు పిల్లలను మంచిగా చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. గ్రామంలో తాగునీటికి ఇబ్బంది ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా చేతి పంపును మంజూరు చేశారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, జిసిడిఓ శకుంతల పాల్గొన్నారు.



# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏమాజి

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ మద్దతు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)** ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జడ్పీటీసీ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆసిఫాబాద్ డిపోలో జరుగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, ఎఫ్‌సీఐ బోర్డు సభ్యులు పులగం తిరుపతి, కేశవరెడ్డి, గోవర్ధన్, విశాల్ ఖండ్రే తదితరులు కార్మికులకు సంఘీభావం ప్రకటించారు. ఆసిఫాబాద్ పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం డిపో ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులు, పోలీసుల మధ్య స్వల్ప వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా కొయ్యల ఏమాజి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కార్మికుడు శంకర్ గౌడ్ ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడంతో పాటు రూ.50 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను ముందుగానే పరిష్కరించి ఉంటే ఈ ఘటన జరిగి ఉండేదేమో లేదని అన్నారు. గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులను మోసం చేసిందని, కార్మిక సంఘాలను రద్దు చేసి వారి హక్కులను కాలరాసిందని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే గతంలో టీఆర్ఎస్‌కు ఎదురైన పరిస్థితులే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికీ ఎదురవుతాయని హెచ్చరించారు. కార్మికులు ధైర్యంగా పోరాటం చేయాలని, అయితే అఘాయిత్యాలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమ్మెకు బీజేపీ ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.



# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఖానాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ అంకం మౌనిక

**నిర్మల్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం):** ఖానాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన అంకం మౌనిక శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటిని త్వరితగతిన పరిష్కరించే దిశగా చైర్‌పర్సన్ కౌన్సిలర్లు సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, మున్సిపాలిటీ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బొప్పారపు సత్యవతి, గుమ్ముల అశోక్ పాల్గొన్నారు.

# అటెండర్ స్థాయి నుండి కౌన్సిలర్ వరకు



- పనిచేసిన పాఠశాలలోనే ఘనంగా సన్మానం
- ఒకప్పుడు పాఠశాల అటెండర్.. నేడు వార్డు కౌన్సిలర్
- తాను పనిచేసిన చోటే ఉపాధ్యాయుల చేతుల మీదుగా సన్మానం అందుకోవడం అరుదైన గౌరవం
- పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చిన కౌన్సిలర్ మేసు పోచమ్మ.

**ఖానాపూర్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం):** ఎక్కడైతే తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారో, అదే చోట ఇప్పుడు ప్రజా ప్రతినిధిగా అడుగుపెట్టి గౌరవాన్ని అందుకోవడం ఒక అరుదైన అనుభవం. ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో ఒకప్పుడు అటెండర్‌గా విధులు నిర్వహించిన మేసు పోచమ్మ, నేడు అదే మున్సిపాలిటీకి ఐదవ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికై తన పాత తోటి ఉద్యోగులు, ఉపాధ్యాయుల చేతుల మీదుగా ఘన సన్మానాన్ని అందుకున్నారు. గురువారం ఇందిరానగర్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పోచమ్మ మాట్లాడుతూ, “గతంలో నేను ఇదే పాఠశాలలో అటెండర్‌గా పనిచేశాను. అప్పుడు నన్ను ఆదరించిన ఉపాధ్యాయులు, ఇప్పుడు ప్రజా ప్రతినిధిగా గెలిచినందుకు సన్మానించి ఆశీర్వదించడం నా జీవితంలో మర్చిపోలేని మధుర జ్ఞాపకం. ఈ పాఠశాల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి నావంతుగా నిరంతరం కృషి చేస్తాను” అని భావోద్వేగంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షరీఫా, ఉపాధ్యాయులు శోభ, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు పుష్ప, సిబ్బంది గంగవ్వ, భట్టి లక్ష్మి, కొంపల్లి లక్ష్మి, నేత నర్సమ్మ, స్థానిక నాయకులు మేష సతీష్, ద్యావతి దామోదర్, కొంపల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి బాబా ఆశయాల బాటలో 'సేవ'

- దండేపల్లిలో ప్రయాణికులకు చల్లని అంబలి పంపిణీ
- సత్యసాయి బాబా ఆరాధన మహోత్సవం సందర్భంగా భక్తుల సేవా కార్యక్రమం
- మండుతున్న వేసవిలో ప్రయాణికుల దాహాన్ని తీర్చి ఉపశమనం కలిగించిన వైనం
- 'మానవ సేవే మాధవ సేవ' అని చాటిన మేదరిపేట సత్యసాయి సేవా సమితి



**దండేపల్లి, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం):**
'మానవ సేవే మాధవ సేవ' అన్న భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధనలను ఆచరణలో చూపుతూ, దండేపల్లి మండలంలోని మేదరిపేట సత్యసాయి సేవా సమితి సభ్యులు మానవీయ దృక్పథాన్ని చాటుకున్నారు. సత్యసాయి బాబా వర్ధంతి (ఆరాధన మహోత్సవం)ని పురస్కరించుకొని, మండుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని శుక్రవారం వారు ప్రయాణికులకు చల్లని అంబలిని పంపిణీ చేశారు. ఏప్రిల్ నెలలో ఎండలు భగభగ మండుతుండటంతో బాటసారులు, వాహనదారులు తీవ్ర దాహంతో అల్లాడుతున్నారు. ఈ క్లిష్ట సమయంలో ప్రయాణికులకు కాస్త ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో సమితి సభ్యులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. శరీరానికి చలువ చేసే అంబలిని ఎంచుకుని, దానిని సిద్ధం చేసి దారిలో వెళ్లే వారికి అందించడం పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ, బాబా ఆశయాలకు అనుగుణంగా సమాజ హితమే లక్ష్యంగా తాము నిరంతరం సేవలు అందిస్తున్నామని తెలిపారు. బాబా ఆరాధన మహోత్సవం రోజు అంబలి పంపిణీ చేయడం ద్వారా, తోటి ప్రాణికి సేవ చేయడమే బాబాకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. వేసవిలో దప్పికతో ఉన్న వారికి సహాయం చేయగలిగినందుకు ఎంతో సంతృప్తిగా ఉన్నామని సమితి సభ్యులు తెలిపారు.

## లఘు చిత్రాల పోటీలకు
# దరఖాస్తుల ఆహ్వానం

**జాతీయ మానవ హక్కుల కమిషన్ మీడియా, కమ్యూనికేషన్ ఉపసంఘాలకులు జైమిని**

**మంచిర్యాల, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**
జాతీయ మానవ హక్కుల సంబంధిత లఘు చిత్రాల పోటీలకు దరఖాస్తు చేసుకోవాలని, ప్రథమ స్థానానికి 2 లక్షల రూపాయలు, ద్వితీయ స్థానానికి 1 లక్ష 50 వేల రూపాయలు, తృతీయ స్థానానికి 1 లక్ష రూపాయల బహుమతి అందించడం జరుగుతుందని జాతీయ మానవ హక్కుల కమిషన్ మీడియా, కమ్యూనికేషన్ ఉపసంఘాలకులు జైమిని కుమార్ శ్రీవాస్తవ ఒక ప్రకటనలో తెలిపారు. లఘు చిత్రాలు హిందీ, ఇతర భారతీయ భాషలలో (ఆంగ్ల భాషలో ఉపశీర్షికలతో) కనీసం 3 నిమిషాల నుండి గరిష్టం 10 నిమిషాల నిడివి కలిగి ఉండాలని తెలిపారు. గూగుల్ డ్రైవ్ ను ఉపయోగించి జూన్ 30 తేదీలోగా nhreshortfilm @gmail.comకు పంపించాలని, దరఖాస్తు ఫారం, నియమ నిబంధనల కొరకు ఆన్ లైన్‌లో https:// nhrc.nic.in, https://nhrc.nic. in/flipbook/ file/225 వెబ్‌సైట్‌లలో సంప్రదించవచ్చని తెలిపారు. ప్రవేశ రుసుము లేదని, "హ్యూమన్ రైట్స్ ఇష్యూస్" థీమ్ ఆఫ్ ఫిలింగా నిర్ణయించడం జరిగిందని, ఫిక్షన్, డాక్యుమెంటరీ, యానిమేషన్ ఏ రకములోనైనా రూపొందించవచ్చని, 2జి.బి.లోపు లఘు చిత్రం ఉండాలన్నారు.



# పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టాలి

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్**



**కన్నెపల్లి, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**
గ్రామాల్లో ప్రతి రోజు పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని సాలిగాం గ్రామంలో పర్యటించారు. పారిశుధ్య పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు మురుగుకాలువలు, రోడ్లను శుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూడాలన్నారు. తడి, పొడి చెత్తను వేరుగా సేకరించాలన్నారు. ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూలీలకు అందజేశారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉదయం పనులకు హాజరు కావాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు సూచించారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు హాజరై ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. మొదటిసారిగా పంచాయతీకి వచ్చిన అదనపు కలెక్టర్ చంద్రయ్యను, డీపీవో వెంకటేశ్వర్‌రావును సర్పంచు ప్రభాకర్, వార్డు సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో రమ్య, ఏపీవో శ్రీనివాస్, కార్యదర్శి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 27న ఎరువుల దుకాణాల బంద్



**ఆదిలాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**
ఈ నెల 27న దేశవ్యాప్తంగా నిర్వహించే బంద్‌కు మద్దతుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేస్తామని ఆ సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామికి సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు తాటిపెల్లి శివప్రసాద్ మాట్లాడుతూ.. ఎరువుల కంపెనీల విధానాలకు నిరసనగా బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎరువుల ధరలు పెరగడం, లింక్ ఉత్పత్తుల వల్ల రైతులపై అదనపు భారం పడుతోందని, రవాణా ఖర్చులతో డీలర్లు నష్టపోతున్నారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకుని ఎరువుల ధరలు తగ్గించాలని, రైతులకు అవసరమైన ఎరువులు మాత్రమే అందేలా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చిలుకూరి రమేష్ రెడ్డి, ఎల్టీ రాకేష్ రెడ్డి, సందేశ్, నెల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలను
# సద్వినియోగం చేసుకోవాలి

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య**

**మంచిర్యాల, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**
ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ధృవపత్రాల పంపిణీ కార్యక్రమానికి కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య లతో కలిసి హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజల ఆలోచనలో మార్పు రావాలని, ప్రభుత్వ పథకాలు అందుకుంటున్న ప్రజలు విద్య, వైద్యం మాత్రం ప్రైవేటు వైపే మొగ్గు చూపుతున్నారని, ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను బలోపేతం చేస్తూ అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలలో సకల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల తయారీ అవకాశాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలకు కల్పించి ఆర్థిక అభివృద్ధికి చేయూత అందించడం జరిగిందని, ఈ అవకాశాన్ని మహిళలు వినియోగించుకోవాలని తెలిపారు. ఇందులో భాగంగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగస్వామ్యులైన ఎ.పి. ప్రొడక్టివిటీ కౌన్సిల్ సంస్థ ప్రతినిధి లింగమూర్తిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పి.డి. సుభాష్, టిఎంసిలు చంద్రయ్య, శ్రీధర్, శిక్షణ నిర్వాహకురాలు ఫర్హాన నాజ్, స్కిల్ ఇంచార్జ్ శబుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



# నైపుణ్యాభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత**



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**
విద్యావంతులైన నిరుద్యోగ యువత నైపుణ్యాభి వృద్ధి ద్వారా ఉపాధి పొందే అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ కెహరిత అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం నిరుద్యోగ యువతీ యువకులకు ఏర్పాటు చేసిన నైపుణ్యాభివృద్ధి అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కల్కెటర్ మాట్లాడుతూ చదువుకున్న నిరుద్యోగ యువత జీవితంలో స్థిరపడాలంటే నైపుణ్యాభివృద్ధి పెంపొందించుకోవాలని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా కార్పొరేట్ కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పించి మంచి స్థాయిలో జీతాలు అందిస్తున్నాయని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ద్వారా నిరుద్యోగ యువతకు ద్విచక్ర వాహనాల రిపేరింగ్, సెల్‌ఫోన్ రిపేరింగ్, ఫొటోగ్రఫీ, వీడియో గ్రఫీ, హౌజ్ వైరింగ్, ప్లంబింగ్, శానిటరీ, కంప్యూటర్, ట్యాలీ, బ్యూటీ పార్లర్, మగ్గం పనులు, జ్యూట్ బ్యాగుల తయారీ వంటి వాటిపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తద్వారా గ్రామాలలో, పట్టణాలలో ఉపాధి పొందవచ్చని తెలిపారు. ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ పథకం గోడ ప్రతులను ఆవిష్కరించారు. జిల్లా మైనార్టీ గురుకుల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో మంచి ప్రతిభ కనబర్చిన వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమాధికారులు రమాదేవి, అశోక్, సురేష్, నదీప్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల సంక్షేమానికి ప్రాధాన్యత







- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- భీమిని మండలంలో ఉపాధి హామీ పనుల పరిశీలన
- ఎండల దృష్ట్యా కూలీలకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశం..

**భీమిని, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులలో ఉపాధి హామీ కూలీల సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని భీమిని మండల కేంద్రంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాలను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగామోహన్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉష్ణోగ్రత తీవ్రమవుతున్న దృష్ట్యా ఉదయం 6 గంటలకు పని ప్రదేశానికి చేరుకొని 11 గంటల లోగా ఇళ్లకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని, పని ప్రదేశాలలో నీడ, త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో రహదారులు, నిబంధనల ప్రకారం వ్యక్తిగత సంబంధిత పనులు మంజూరు చేస్తామని, కూలీలు 100 రోజుల పని పూర్తి చేసుకోవాలని తెలిపారు. గ్రామ సభల ద్వారా గుర్తించిన పనుల నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు 90 రోజుల పని దినాలను ఉపాధి హామీ పథకం ద్వారా కల్పించడం జరుగుతుందని తెలిపారు. అవసరం అయిన వారికి ఇంకుడు గుంతలు, పశువుల షెడ్లు, ఫారం పాండ్లు, చేపల చెరువులు వంటి పనులను మంజూరు చేస్తామని తెలిపారు. పనుల నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తున్న భీమిని, బిట్టూరుపల్లి, చిన్న గుడిపేట క్షేత్ర సహాయకులు లీలావతి, సాయిరాం, సత్యనారాయణ లను శాలువాలతో సత్కరించి నగదు బహుమతి అందజేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, గర్భిణులు ఆసుపత్రులలోనే ప్రసవాలు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. సాధారణ ప్రసవాలు, సిజేరియన్ల వివరాలు తెలుసుకొని వైద్యులకు పలు సూచనలు చేశారు. ఆసుపత్రిలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ బికర్ణదాస్‌తో కలిసి హాజరు పట్టిక, భూభారతి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరిచూసి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భీమిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామసభకు అధికారులతో కలిసి హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయితీరాజ్ వ్యవస్థ ద్వారా గ్రామ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పరిపాలన సౌలభ్యం కొరకు గ్రామ సర్పంచ్, ఎం పి టి సి, ఎంపిపి, జిల్లా పరిషత్ వ్యవస్థల ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించాలని, క్షేత్రస్థాయిలో స్థానికత కలిగిన ప్రజా ప్రతినిధులకు సమస్యలపై పూర్తి అవగాహన ఉంటుందని, తద్వారా సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని తెలిపారు. ఉపాధి హామీ పథకం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి ప్రభుత్వం పథకాలు విజయవంతం కావడంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామసభకు అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతలు హాజరుకావాలని, గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ఆస్కారం ఉంటుందని తెలిపారు. అనంతరం కన్నెపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. వేసవి అయినందున వడదెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు



- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్
- మృతి చెందిన డ్రైవర్ కుటుంబానికి రూ. కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

**మంచిర్యాల, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్టీసీ కార్మికుల ఉసురు తగులుతుందని బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల ఆర్టీసీ డిపోలో కార్మికులు తలపెట్టిన సమ్మె కు సంఘీభావం తెలిపారు. నర్సంపేట ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా పనిచేస్తున్న కోలా శంకర్ గౌడ్ పెట్రోలు పోసుకొని నిప్పంటించుకుని గాయాలతో బాధపడుతూ మృతి చెందడం తీవ్ర బాధాకరమన్నారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం రూ.1 కోటి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలన్నారు. అన్ని విధాల కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. మృతి చెందిన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆర్టీసీని ప్రభుత్వ రంగ సంస్థగా గుర్తించి ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణలోకి తీసుకొస్తామన్న హామీలు గాలి మాటలు గానే మిగిలిపోయాయి అన్నారు. ప్రభుత్వంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయిన ఆర్టీసీ కార్మికుల గోడును వినిపించుకోలేదన్నారు. సమ్మె చేస్తున్న కార్మికుల సమస్యలపై కనీసం చర్చలు జరపకుండా కాలయాపన చేయడం సిగ్గు చేటన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం 58 రోజులపాటు ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే కనీసం వారి సమస్యలు విన్న పాపాన పోలేదన్నారు. అప్పుడు 28 మంది కార్మికుల ఆత్మహత్యకు కారకుడు అయ్యారని ఆరోపించారు. ప్రస్తుతం అదే విధానాన్ని సీఎం రేవంత్ రెడ్డి అవలంబిస్తున్నారని ధ్వజమెత్తారు. కార్మికుల ఉసురు తగిలి తగిన మూల్యం చెల్లించక తప్పదు అన్నారు. తక్షణమే శంకర్ గౌడ్ కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగందుల. కృష్ణమూర్తి, వంగపల్లి.వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వైద్య.శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు అమీర్ శెట్టి.రాజు, నాయకులు బెల్లంకొండ మురళి, శ్రీనివాస్, రాజబాబు, రాజన్న, కరీం, శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

- ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ
- వడదెబ్బ నుంచి రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టిన చింతగూడ గ్రామ పంచాయతీ
- కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లపై అవగాహన, నీడ కోసం ప్రత్యేక ఏర్పాట్లు
- జన్నారం మండలం చింతగూడలో ఘనంగా నిర్వహించిన ప్రత్యేక గ్రామసభ

**జన్నారం, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం):**

జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం జన్నారం మండలం చింతగూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని గ్రామ సర్పంచ్ సుతారి సుమలత వారికి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా మండుతున్న నేపథ్యంలో కూలీలు వడదెబ్బ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ సూచించారు. కూలీల కోసం పని ప్రదేశాల్లో నీడ కోసం ప్రత్యేకంగా నెట్లను ఏర్పాటు చేశామని, అలాగే ఎండ తీవ్రత నుంచి రక్షణ పొందేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను కూడా అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ సౌకర్యాలను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమర్ షరీఫ్, గ్రామ కార్యదర్శి రాజన్న, ఉప సర్పంచ్ కావ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కిష్టయ్య, మాజీ వైస్ ఎంపీపీ సుతారి వినరు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను పరిష్కరిస్తాం

**నిర్మల్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

ఆర్టీసీని సంరక్షించుకునే బాధ్యత ప్రభుత్వం కార్మికులపై ఉందని కార్మికులు లేవలెత్తిన డిమాండ్లను ప్రభుత్వం తప్పకుండా పరిష్కరిస్తుందని జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గత రెండు మూడు రోజులుగా ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెపై సంబంధిత అధికారులతో ఆరా తీశారు. ఆర్టీసీ కార్మికుల డి మాండ్లు న్యాయబద్ధమైనవిని ఎన్నికల్లో ఇచ్చి న ఆమె మేరకు వాటిని ఏ విధంగా పరిష్కరించాలో ప్రభుత్వం ఆలోచిస్తుందని కార్మికులు ఆలోచించి తమ పోరాటాన్ని శాంతియుతంగా కొనసాగించాలని తెలిపారు. కార్మికులు ఆత్మహత్యలకు పూనుకోవడం సరికాదని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీల కుట్ర ఉందని వారి మాయలో పడి ఆర్టీసీ కార్మికులు ఆందోళన చేస్తే సంస్థకి నష్టం వస్తుందన్నారు.

# రాజకీయాలకు అతీతంగా పని చేస్తాం

- సోనాల సర్పంచ్ బిందుజ
- జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామంలో ప్రత్యేక సమావేశం..
- గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం కోరిన ప్రజాప్రతినిధులు
- పంచాయతీ కార్యదర్శి వెంకటరమణకు సన్మానం



**బోథ్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం):**

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోనాల గ్రామంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యల్ల బిందుజ సుధీర్ రెడ్డి, కార్యదర్శి వెంకటరమణ మాట్లాడుతూ.. తమ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధి పనుల్లో రాజకీయాలకు తావులేకుండా, అందరూ కలిసికట్టుగా పనిచేయాలని గ్రామస్తులకు వారు విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పనుల అమలులో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలందరి పూర్తి సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి వెంకటరమణను సర్పంచ్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.




# బొగ్గు రవాణా లక్ష్యాలను ఛేదించాలి

- సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి
- సత్తుపల్లి జేవీఆర్ సీహెచ్‌పీ నుంచి రోజుకు 50 వేల టన్నుల రవాణాకు ఆదేశం..
- కోల్ బంకర్ల సాంకేతిక సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి..
- ఒడిశా నైనీ బొగ్గు బ్లాక్‌లో 6 మిలియన్ టన్నుల వార్షిక ఉత్పత్తి లక్ష్యం
- రవాణా అవరోధాల తొలగింపునకు స్థానిక యంత్రాంగంతో సమన్వయం చేసుకోవాలి

**బెల్లంపల్లి, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**
ఏడాదికి కోటి టన్నులకు పైగా బొగ్గు రవాణా జరుపుతున్న జేవీఆర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ లో సాంకేతిక సమస్యలను అధిగమించి ఈ ప్లాంటు నుండి పూర్తి స్థాయిలో బొగ్గు రవాణా జరిగే విధంగా చూడాలని, సగటున రోజుకు 45 నుండి 50 వేల టన్నుల బొగ్గు రవాణా చేయాలని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశించారు అలాగే ఒడిశాలోని నైనీ బ్లాక్ నుండి ఏడాది 60 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని, అలాగే బొగ్గు రవాణాలో తలెత్తిన అవరోధాలను అధిగమించాలని, స్థానిక ప్రభుత్వ అధికారులు, ప్రజల సహకారంతో లక్ష్యాలు సాధించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన ఈ రెండు కీలక అంశాల పైన ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులతో సమీక్షించారు. సత్తుపల్లి ఏరియా నుంచి ప్రతీ రోజు సుమారు 50 వేల టన్నుల బొగ్గు రవాణా చేయాల్సి ఉంటుందని, కోల్ బంకర్లలో ఏర్పడిన సాంకేతిక సమస్యలను పరిష్కరించుకొని ఏరియా నుంచి బొగ్గు రవాణాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఆయన తెలిపారు. సత్తుపల్లి ఏరియాలో గల జేవీఆర్-2 ఓపెన్ కాస్ట్ గని నుండి ఈ ఆర్థిక సంవత్సరం 11 మిలియన్ టన్నుల బొగ్గును, కిష్టారం ఓపెన్ కాస్ట్ గని నుండి 24 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని, సగటున రోజుకు సుమారు 45 నుండి 50 వేల టన్నుల బొగ్గు జేవీఆర్ సి.హెచ్.పి నుండి వినియోగదారులకు రవాణా జరపాల్సిన అవసరం ఉంటుందని, కనుక సిహెచ్‌పిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికిచర్యలను చేపట్టాలని ఛైర్మన్ ఆదేశించారు. ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ సి.హెచ్.పి సంపూర్ణ వినియోగానికి చేపడుతున్న చర్యలను వివరించారు. కాగా ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాకుకు ఈ ఏడాది 6 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించామని, బొగ్గు ఉత్పత్తితో పాటు బొగ్గు రవాణా కూడా సమర్థంగా జరపాలన్నారు. అక్కడ కోల్ కారిడార్ రోడ్డు నిర్మాణం పూర్తవడానికి కొంత సమయం పడుతుంది కాబట్టి ఈలోపు సమీపంలోని రైల్వే సైడింగులకు రోడ్డు మార్గం ద్వారా బొగ్గును రవాణా చేయాలని, ఈ విషయంలో స్థానిక ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజల సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. నైనీ బొగ్గు బ్లాక్ నుండి సమీపంలోని రైల్వే సైడింగుల వరకు బొగ్గు రవాణా జరపడానికి తీసుకుంటున్న చర్యలను జనరల్ మేనేజర్ బైద్య వివరించారు. అలాగే ఈ గనిలో పనిచేయడానికి కావలసిన అధికారులు, కార్మికులు, సూపర్వైజర్ సిబ్బంది అవసరాన్ని కూడా ఆయన ఛైర్మన్ కు నివేదించారు. ఈ సమీక్ష కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ఎల్.విసూర్యనారాయణ, డైరెక్టర్ కె.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ ఎం.తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.వెంకన్న, జనరల్ మేనేజర్ టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.



### విద్యాబోధనతో పాటు

# విలువలనూ నేర్పాలి

### అయ్యన్న గారి భూమయ్య

**నిర్మల్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం):**
విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తకాల ద్వారా లభించే విద్యాబోధన మాత్రమే సరిపోదని, సంస్కారవంతమైన మానవీయ విలువలను కూడా అలవర్చాలని బీజేపీ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి అయ్యన్న గారి భూమయ్య అన్నారు. స్థానిక విజయ హైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన 'గ్రాడ్యుయేషన్ డే' వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు అకడమిక్ విజయాలతో పాటు క్రమశిక్షణ, సంస్కారం కలిగి ఉండాలని సూచించారు. సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగడానికి విలువలతో కూడిన విద్యే పునాది అని ఆయన పేర్కొన్నారు. అనంతరం విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నాగభూషణం, ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి, కమిటీ సభ్యులు సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఆత్రం సుగుణ

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**
పేదల జీవితాల్లో స్థిరత్వం తీసుకురావడంలో సొంత ఇల్లు కీలక పాత్ర పోషిస్తుందని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ పట్టణంలోని 5వ వార్డు పరిధిలో ఇందిరమ్మ గృహ పథకం కింద నిర్మించిన ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గృహ యజమానులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న సుగుణక్క, వారికి నూతన వస్త్రాలు అందించి ఆశీస్సులు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకుని ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాల ద్వారా వారి సొంతింటి కలను సాకారం చేస్తోందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తిస్తూ గృహ నిర్మాణం వంటి కీలక రంగాలపై ప్రత్యేక దృష్టి



సారిస్తోందన్నారు. రాబోయే రోజుల్లో కూడా పేదల అభ్యున్నతికి మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అనుమండ్ల స్వప్న రాణి-సాయి, డీసీసీ ఉపాధ్యక్షులు తారిక్ బిన్ అహ్మద్, కట్కర్ భీమ్రావు, మాజీ ఎంపీటీసీ సిడాం తిరుపతి, నాయకులు ఖలీం, సుజాయిత్ ఖాన్, రాము తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యం ఉంటేనే ఉజ్వల భవిష్యత్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు విద్యతో పాటుగా నైపుణ్యాలు కలిగిన కోర్సులను నేర్చుకోవడంతోనే ఉద్యోగాలు లభిస్తాయని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఉట్నూర్ మండలం కేబీ కాంప్లెక్స్ వైటిసిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన నైపుణ్య అభివృద్ధి శిక్షణ అవ గాహన సదస్సులో ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మట్ తో కలసి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొట్టు పటేల్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన అనంతరం ఎమ్మెల్యేనీ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిక్షణ పొందుతున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, చదువులో డిగ్రీ పట్టా పొందడం ఎంత ముఖ్యమో దానికి నైపుణ్యత కలిగి ఉండడం అవసరమన్నారు. ప్రజా ప్రభుత్వం విద్యార్థులు యువత పట్ల నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు, ఉచిత శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తూ విద్యార్థుల్లో నైపుణ్యాన్ని తెలియజేస్తూ ఉద్యోగాలు సాధించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తోడుంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను తెలియజేయడమే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమమే 99 రోజుల యాక్షన్ ప్లాన్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదివాసీ, గిరిజన యువతను చైతన్య పరిచేందుకు అనేక ప్రభుత్వ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సిబ్బంది, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



### ఇండ్ల గణన కార్యక్రమాన్ని

# పకడ్బందీగా చేపట్టాలి

### ఎటువంటి పొరపాట్లకు తావివ్వొద్దు
### ప్రతీ అంశంపై అవగాహన కలిగి ఉండాలి
### అనుమానులు ఉంటే వెంటనే నృత్తి చేసుకోవాలి
### కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత

**జైనూర్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**
జనగణన 2027 లో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైనూర్ మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి 32 అంశాలపై సమాచారాన్ని స్పష్టంగా సేకరించాలని, ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. శిక్షకులు అందించే ప్రతి అంశాన్ని నోట్ చేసుకోవాలని, ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో 994 మంది ఎన్యుమరేటర్లు, 174 మంది సూపర్వైజర్లు ఇండ్ల గణన కార్యక్రమంలో విధులు నిర్వహిస్తారని తెలిపారు. 1 వేయి 689 ఇండ్ల జాబితా బ్లాక్ లను గుర్తించడం జరిగిందని, ఇన్నోరేటర్లు ఎలాంటి పొరపాట్లు లేకుండా ఇండ్ల గణన ప్రక్రియను చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆడ బీర్షాప్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మూడో రోజుకు చేరిన ఆర్టీసీ కార్మికుల సమ్మె

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**
ఆర్టీసీ సమ్మె జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో పరిధిలో మూడో రోజు కొనసాగింది. సమ్మె విరమించాలని అధికార పక్ష నాయకులు కోరుతుండగా కార్మికులు ఎటువంటి చర్యలకు పాల్పడకుండా పోలీసు బందోబస్తు పెంచారు. డిపో పరిధిలో పూర్థి స్థాయిలో బస్సులు నడవక ప్రయాణి కులు ఇబ్బందులు పడ్డారు. గురువారం సాయంత్రం ఆసిఫాబాద్ డిపోకు చెందిన బస్సు మంచిర్యాలకు వెళ్లి వస్తుండగా ఏసీ సీలో ఆటోను ఢీ కొట్టింది. దీంతో అప్రమత్తమైన అధికారులు డ్రైవర్ల నియమకంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. అయినప్పటికీ ప్రయాణికులు తాత్కాలిక డ్రైవర్లను నమ్మలేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి తలెత్తింది.




కాగా సమ్మె శిబిరంను బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏమాజీలు సందర్శించి మద్దతు తెలిపారు. జిల్లా ఎస్పీ నితికా పంత్ శిబిరాన్ని సందర్శించి కార్మికులు ఎటువంటి అఘాయిత్యాలకు పాల్పడకూదన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సమ్మె చేసుకునే హక్కు ఉందన్నారు. డిపో పరిధిలో మొత్తం 50 బస్సులు, 27 అద్దె బసులు ఉండగా మూడో రోజు 25 అద్దె బస్సులు, 20 ప్రభుత్వ బస్సులు నడిచాయి. పూర్తిస్థాయిలో బస్సులు నడవక పోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. కాగా వరంగల్ జిల్లా నర్సంపేట డిపో పరిధిలో ఆత్మహత్య చేసుకున్న కార్మికుడు శంకర్‌గౌడ్‌కు జేఏసీ ఛైర్మన్ అశోక్, వైస్ ఛైర్మన్ మంజుల, ఏఐటీయూసీ నాయకులు దివాకర్, ఉపేందర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మంగ, శ్రీశైలం, నివాళులు అర్పించారు. జిల్లా కేంద్రంలో కార్మికులు ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.



## అంధకార గూడెంలో
# వెలుగుల పండుగ



- పోలీస్ బాసటతో మురిసిన ఆదివాసీలు
- చీకటిలో మగ్గుతున్న 'జైతు పటేల్ గూడ'కు బాసటగా నిలిచిన జిల్లా పోలీస్ యంత్రాంగం
- 22 నూతన విద్యుత్ దీపాల ఏర్పాటు
- 3 కిలోమీటర్ల మేర మెరుగైన రవాణా సౌకర్యం.
- ఎస్పీ అఖిల్ మహాజన్ మార్గదర్శకత్వంలో పోలీస్ శాఖ వినూత్న సేవా కార్యక్రమం..
- పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన గిరిజన వాసులు

**ఆదిలాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం):** ఆదిలాబాద్ జిల్లా పోలీస్ శాఖ కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యతలోనూ తమదైన ముద్ర వేస్తోంది. మౌలిక సదుపాయాలు లేక అంధకారంలో సతమతమవుతున్న మారుమూల గూడెం 'జైతు పటేల్ గూడ'లో పోలీస్ శాఖ చేపట్టిన అభివృద్ధి పనులు స్థానిక ఆదివాసీల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాయి. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మార్గదర్శకత్వంలో, పోలీసులు గిరిజన గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చారు.

**అంధకారాన్ని పారద్రోలిన విద్యుత్ దీపాలు...**

తరతరాలుగా సరైన వెలుతురు లేక చీకటిలో మగ్గుతున్న జైతు పటేల్ గూడను వెలుగులమయం చేసేందుకు పోలీసులు పూనుకున్నారు. గ్రామంలో రాత్రిపూట భద్రతతో పాటు ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించే లక్ష్యంతో 22 నూతన విద్యుత్ దీపాలను (స్ట్రీట్ లైట్లు) ఏర్పాటు చేశారు. శుక్రవారం సాయంత్రం సిరికొండ ఎస్సై పూజ ఈ విద్యుత్ దీపాలను ప్రారంభించగా, గ్రామస్తుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది.

**3 కిలోమీటర్ల రహదారి పునరుద్ధరణ...**

విద్యుత్ దీపాలతో పాటు, గ్రామస్తుల రవాణా ఇబ్బందులను తొలగించేందుకు పోలీస్ శాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామానికి వెళ్లే 3 కిలోమీటర్ల కష్టతరమైన మట్టి దారిని బాగు చేసేందుకు నడుం బిగించింది. సిరికొండ జేసీబీ మరియు ట్రాక్టర్ యూనియన్ సహకారంతో, ఏకంగా 130 ట్రాక్టర్ల మొరం మట్టిని వేసి ఈ మార్గాన్ని అత్యంత సుగమంగా మార్చారు. దీంతో ఏళ్లనాటి రవాణా కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించింది. ఈ పనుల్లో సహకరించిన స్థానిక యూనియన్ నాయకులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

**మా గుండెల్లో నిలిచిపోతారు: గ్రామస్తుల కృతజ్ఞతలు...**

ఈ సందర్భంగా గ్రామస్తులు ఎస్పీ అఖిల్ మహాజన్, స్థానిక పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "పోలీసులు మాకు కేవలం రక్షణే కాదు, మా జీవితాల్లో వెలుగులు కూడా నింపారు. ఏళ్ల తరబడి మేము ఎదుర్కొన్న కష్టాలను గుర్తించి, యుద్ధప్రాతిపదికన ఈ అభివృద్ధి పనులు చేపట్టిన తీరు అద్భుతం. మీరు మాకు అందించిన ఈ సాయాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటాం" అని గ్రామస్తులు ఉద్వేగంతో తెలిపారు. పోలీస్ శాఖ కేవలం చట్ట పరిరక్షణకే కాకుండా, ప్రజా జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా చేపట్టిన ఈ సేవా కార్యక్రమంపై జిల్లావ్యాప్తంగా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్సై పూజ, సర్పంచ్ లక్ష్మణ్, ట్రాక్టర్ యూనియన్ నాయకులు షేక్ ఇమామ్, షేక్ బబ్లు, నీలకంఠ, అంబాజీ, సునీల్ పటేల్, పోలీస్ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నైపుణ్యంతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు



- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఆధునిక నైపుణ్యాభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహణ
- సాంకేతిక యుగంలో ప్రపంచవ్యాప్త ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని కలెక్టర్ పిలుపు
- ఐటీ, సేవా రంగం, స్వయం ఉపాధిలో రాణించేందుకు అవసరమైన నైపుణ్యాలపై విద్యార్థులకు దిశానిర్దేశం...
- డిజిటల్ స్కిల్స్, ఇంటర్వ్యూ నైపుణ్యాలపై నిపుణులతో వివరణాత్మక సెషన్



**ఆదిలాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)** యువత నైపుణ్యాలను పెంపొందించుకుని ఆధునిక ప్రపంచంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా సూచించారు. శుక్రవారం స్థానిక రిమ్స్ ఆడిటోరియంలో 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఆధునిక నైపుణ్యాభివృద్ధి అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలం పూర్తిగా సాంకేతిక ఆధారితమైందని, కంప్యూటర్ యుగంలో ప్రతిభతో పాటు నైపుణ్యాలకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. జిల్లాలోని యువత తమ సామర్థ్యాలను పరిమితం చేసుకోకుండా ప్రపంచవ్యాప్తంగా లభిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దాన్ని సాధించేందుకు క్రమశిక్షణతో, ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువతలో ఉన్న ప్రతిభను వెలికితీసి, ఉపాధి అవకాశాలకు అనుసంధానం చేయడమే ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని, యువత ఈ అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా యంత్రాంగం, కళా అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో నిపుణులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ రంగాల్లో ఉన్న ఉపాధి అవకాశాలను వివరించారు. ముఖ్యంగా ఐటీ, సేవా రంగం, స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు అవసరమైన నైపుణ్యాలు, శిక్షణా మార్గాలను స్పష్టంగా వివరించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉద్యోగ అవకాశాలను గుర్తించడం, ఇంటర్వ్యూ నైపుణ్యాలు, డిజిటల్ స్కిల్స్‌పై వివరించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ డా.జైసింగ్ రాథోడ్, జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి గణేష్ జాదవ్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఎం. మనోహర్ రావు, మైనార్టీ సంక్షేమ అధికారి కలీం, యువజన క్రీడల అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## 'జనగణన' పకడ్బందీగా నిర్వహించాలి

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)** జనగణన-2027 ప్రక్రియను జిల్లాలో అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులకు స్పష్టం చేశారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని టీటీడీసీ కేంద్రంలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు ఏర్పాటు చేసిన రెండవ దశ శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జనగణన ప్రక్రియలో భాగంగా హౌస్‌లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్ పనులను ఎలాంటి లోపాలకు తావులేకుండా పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ఈసారి జనగణనను పూర్తిస్థాయిలో డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో వివరాల సేకరణ కోసం 'సెన్సస్ మేనేజ్‌మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టమ్' వంటి ఆధునిక యాప్‌లు, పోర్టల్స్‌ను వినియోగంలోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా ఉపయోగించడం ద్వారా గణాంకాల్లో ఖచ్చితత్వం పెరుగుతుందని, పొరపాట్లు నివారించవచ్చని అన్నారు. జనగణన నమోదు ప్రక్రియను రెండు విడతల్లో చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. ముందుగా ప్రజలు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. అనంతరం మే 11 నుండి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి గృహాల జాబితాను సేకరిస్తారని చెప్పారు. "జనగణన ద్వారా ప్రజల సంక్షేమం" అనే నినాదంతో ప్రతి పౌరుడి వివరాలు నమోదు కావాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో సిబ్బంది పూర్తి అవగాహనతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అధికారులకు జనగణన కిట్లను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.


# నిర్మల్‌లో మూడో రోజు ఆర్టీసీ సమ్మె




## నోటికి నల్ల వస్త్రం కట్టుకొని నిరసన

**నిర్మల్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)** ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ కార్మికులు, ఉద్యోగులు చేస్తున్న సమ్మె శుక్రవారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా డిపో కార్యాలయం ఎదుట ఉద్యోగులు, సిబ్బంది, కార్మికులు ధర్నా నిర్వహించారు. కార్మికుల పక్షాన పోరాడుతూ ఆత్మహత్య చేసుకున్న శంకర్ గౌడ్‌కు నివాళులు అర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆర్టీసీ కార్మికులు గత మూడు రోజులుగా తమ సమస్యల పరిష్కరించాలని నిరసన చేస్తున్న ప్రభుత్వానికి కనికరం లేకుండా పోయిందని తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. లేదంటే సమ్మెను మరింత ఉధ్రుతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం నిర్మల్ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు, సిబ్బంది ఆయా యూనియన్ల నాయకులు ఉన్నారు.





## ఆయుష్మాన్ 'పతీ పత్నీ ఔర్ వో దో'

అందాల రాణిని చూడగానే మనసు పడితే.. గుండెకు చాలా కష్టంగా ఉంటుంది.. అందుకే ఈ సమస్యని మనసులోనే పరిష్కరించాలంటూ ముగ్గురు భామలతో కలిసి సంగీత్‌లో స్టెప్పులేస్తున్నాడు బాలీవుడ్ హీరో ఆయుష్మాన్ ఖురానా. ఆయన.. సారా అలీఖాన్, వామికా గబ్బి, రకుల్ ప్రీత్ సింగ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'పతీ పత్నీ ఔర్ వో దో'. ఈ చిత్రానికి ముదస్సర్ అజీజ్ దర్శకత్వం వహిస్తున్నారు. భూషణ్ కుమార్, రేణు రవిచోప్రా, క్రిషన్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మే 15న ఈ సినిమా థియేటర్లలోకి రానున్న నేపథ్యంలో చిత్రబృందం తాజాగా 'రూప్ ది రాణి' అనే గీతాన్ని విడుదల చేసింది. 'ముగ్గురు హసీనాలు.. ఏక్ పాండేజీ... ఫుల్ హంగామా' అనే క్యాప్షన్‌ని జోడించింది. పెళ్లి సందడిలో హీరో.. హీరోయిన్లతో కలిసి చేస్తున్న డాన్స్ సన్నివేశాలతో సాగుతున్న ఈ పాట ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా ఉంది. ఈ గీతానికి ఇందీవర్ సాహిత్యం అందించగా.. గురు రంధవా, హీర్‌తో కలిసి ఆలపించారు. ఈ సినిమాలో ఆయుష్మాన్ ప్రజాపతి పాండే పాత్రలో అలరించనున్నాడు.



## మోడలింగ్ టు మూవీస్..

ఐశ్వర్యరాయ్ స్ఫూర్తితో 18 ఏళ్లకే మోడలింగ్ మొదలుపెట్టిన రకుల్, ఒకప్పుడు జూనియర్ నేషనల్ లెవల్ గోల్ఫ్ క్రీడాకారిణి కూడా. అయితే గోల్ఫ్ ఆడితే శరీర రంగు మారుతుందనే భయంతో ఆటకు దూరమై కెమెరా ముందుకు వచ్చింది. చదువును మధ్యలో వదలడం ఇష్టం లేక అప్పట్లో వచ్చిన మొదటి సినిమా ఆఫర్‌ను వద్దనుకుంది. కానీ, కేవలం కారు కొనాలన్న ఆశతో, భారీ పారితోషికం ఇస్తామన్న కన్నడ మూవీతో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ నుంచి వచ్చి దక్షిణాది గురించి ఏమీ తెలియకపోయినా, తన తండ్రి ప్రోత్సాహంతో నటిగా మారి స్టార్ ఇమేజ్ సొంతం చేసుకుంది. వివాహం తర్వాత ప్రస్తుతం ఆమె బాలీవుడ్ చిత్రాలకు ప్రాధాన్యమిస్తూ తన సెకండ్ ఇన్నింగ్స్ కొనసాగిస్తోంది.

## సితార బ్యానర్‌లో నితిన్

నితిన్ పుట్టినరోజు సందర్భంగా సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ వారు ఆయనతో సినిమా చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. అయితే ఆ సమయంలో ఆ సినిమాకు దర్శకుడు ఎవరు అనేది మాత్రం వారు వెల్లడించలేదు. కానీ ఈ చిత్రానికి కొత్త దర్శకుడు దర్శకత్వం వహించబోతున్నట్లు వార్తలు వినిపించాయి. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ వారు నితిన్‌తో చేయబోయే సినిమాకు ఒకరు కాదు, ఇద్దరు దర్శకులు దర్శకత్వం వహించబోతున్నట్లు తెలుస్తోంది. వారిద్దరూ కూడా కొత్త దర్శకులేనని సమాచారం.సోము, నరి అనే ఇద్దరు కొత్త దర్శకులు ఈ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నట్లు తెలుస్తోంది. మే 4వ తేదీన ఈ సినిమాను లాంచ్ చేయనున్నట్లు, మే 6వ తేదీ నుండి షూటింగ్ ప్రారంభించనున్నట్లు సమాచారం. కేవలం 55 రోజుల్లోనే మొత్తం షూటింగ్ పూర్తి చేసే విధంగా ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి సురేష్ బొబ్బిలి సంగీతం అందించబోతున్నట్లు సమాచారం. ఇక నితిన్‌తో నాగ వంశీ ఏ జానర్‌లో చిత్రాన్ని నిర్మిస్తాడు అన్న విషయంపై ఇండస్ట్రీ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ప్రస్తుతం నితిన్ వరుస ఫ్లాప్‌లలో ఉన్నాడు. మరి ఈ నటుడికి నిర్మాత నాగ వంశీ ఏ స్థాయి విజయాన్ని అందిస్తాడో చూడాలి.




# రైతుకు నాణ్యమైన విత్తనాలే లక్ష్యం



- తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి
- నకిలీ విత్తనాల కట్టడికి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం
- వరికి ప్రత్యామ్నాయంగా లాభదాయక పంటల సాగును ప్రోత్సహించాలి
- ఖరీఫ్ సీజన్‌కు సరిపడా విత్తనాలు సిద్ధం
- 2 లక్షల ఎకరాల్లో వరి సాగుకు ప్రణాళిక

**మంచిర్యాల, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ క్రమంలో రైతులకు నమ్మకమైన, అధిక దిగుబడిని ఇచ్చే నాణ్యమైన విత్తనాలను అందించాలని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాల వ్యవసాయ అధికారులు సురేఖ, విత్తన డీలర్లు, సహకార సంఘాల ప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ఎఫ్‌పీఓల ప్రతినిధులతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కల్తీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ పరిస్థితులలో వారిని నాణ్యమైన విత్తనాల వినియోగం వైపు మళ్లించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ముఖ్యంగా ఈ 2 జిల్లాల్లో పత్తి సాగు విస్తీర్ణం అధికంగా ఉందని, ప్రతి సంవత్సరం నకిలీ పత్తి విత్తనాల వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, కట్టడి చేసేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరి సాగు మాత్రమే కాకుండా, రైతులు లాభదాయకమైన వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపాలని తెలిపారు. వరికి ప్రత్యామ్నాయంగా పెసర, కంది, మినుము, శనగ, వేరుశనగ, నువ్వులు వంటి పంటలను సాగు చేయడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. విత్తనాభివృద్ధి సంస్థ నేరుగా రైతులతో అనుసంధానమై విత్తన ఉత్పత్తి చేపడుతుందని, కఠినమైన ప్రమాణ పరీక్షల తర్వాత వాటిని ధృవీకరించి రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జిల్లాలలో విత్తనాల కొరత లేదని, సన్న రకాలు బి పి టి 52 04, ఆర్ఎన్ఆర్ 15048, కెఎన్ఎం 1638 అందుబాటులో ఉన్నాయని, దొడ్డు రకాలు కెఎన్ఎం 118, ఎమ్‌టియు 10 10 కూడా రైతులకు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం సూచించిన ఈ రకాలను మాత్రమే డీలర్లు విక్రయించాలని, విత్తనాభివృద్ధి సంస్థ విత్తనాలను ప్రతి విత్తన డీలర్ విక్రయించాలని, పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము విత్తనాలను సకాలంలో అందిస్తామని తెలిపారు. ఈ వానకాలంలో 2 జిల్లాలలో సుమారు 2 లక్షల ఎకరాలలో వరి సాగు అవుతుందని, ఇందుకు 50 వేల క్వింటాళ్ల విత్తనం అవసరమని, కనీసం 20 వేల క్వింటాళ్లను విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా సరఫరా చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. త్వరలో రాబోయే నూతన విత్తన చట్టం రైతుల హక్కులతో పాటు డీలర్ల ప్రయోజనాలను కాపాడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలు వినియోగించేలా, పంట మార్పిడి చేపట్టేలా వ్యవసాయ శాఖ తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కంది, మినుము పంటలపై అవగాహన కల్పించాలని డీలర్లు కోరగా, విత్తన సరఫరాలో తాము భాగస్వాములం అవుతామని మహిళా సంఘాలు ముందుకు రావడం శుభ పరిణామమని తెలిపారు. పంట సాగులో శాస్త్రీయ, సేంద్రీయ పద్ధతులను అవలంబించడం ద్వారా ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులు దిగుబడి చేయవచ్చని తెలిపారు. సాధారణ పంటలే కాకుండా ప్రత్యామ్నాయంగా కూరగాయలు, పండ్ల సాగుపై రైతులు దృష్టి సారించేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. పంట సాగులో వివిధ రకాలైన పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని, సమావేశంలో ఆసిఫాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ, సహకార అధికారులు, ఏడీఏలు, ఎంఏఓలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# వారాలు గడిచినా దొరకని ఆచూకీ





- గల్లంతైన వ్యక్తి కోసం గోదావరి తీరంలో గాలింపు
- ఈ నెల 16 నుండి కనిపించకుండాపోయిన నాగసముద్రం వాసి గూడ మల్లేష్
- డాగ్ స్క్వాడ్, డ్రోన్ కెమెరాలతో గోదావరి తీరం, పొలాల్లో పోలీసుల ముమ్మర తనిఖీలు
- సీఐ రమణమూర్తి ఆధ్వర్యంలో 200 మంది గ్రామస్తులతో కలిసి విస్తృత గాలింపు చర్యలు..

**దండేపల్లి, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం):**

దండేపల్లి మండలం నాగసముద్రం గ్రామానికి చెందిన గూడ మల్లేష్ అనే వ్యక్తి ఈ నెల 16న తిమ్మాపూర్‌లోని గోదావరి తీరంలో అదృశ్యమయ్యాడు. వారం రోజులు గడుస్తున్నా అతని ఆచూకీ లభించకపోవడంతో, పోలీసులు మరియు గ్రామస్తులు శుక్రవారం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపటారు. ఈ నెల 16న రాత్రి మల్లేష్ కొందరితో కలిసి తిమ్మాపూర్‌లోని రామాలయం సమీపంలో ఉండగా, అక్కడకు వచ్చిన వారిని పోలీసులు అనుమానించి పారిపోయారు. ఆ తర్వాత అందరూ కలిసినా మల్లేష్ మాత్రం తిరిగి రాలేదు. అతని ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఈ మేరకు మల్లేష్ భార్య సుజాత ఈ నెల 18న జన్నారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు ప్రారంభించారు. అప్పటి నుండి గోదావరి నది పరిసర ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్, డ్రోన్ కెమెరాలతో పోలీసులు గాలింపు చేపడుతున్నారు. శుక్రవారం లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి ఆధ్వర్యంలో సుమారు 200 మంది గ్రామస్తులతో కలిసి గోదావరి తీరం వెంబడి, పొదల్లో, పొలాల్లో కూలంకషంగా తనిఖీలు నిర్వహించారు. గల్లంతైన వ్యక్తి ఆచూకీ లభించే వరకు గాలింపు కొనసాగిస్తామని సీఐ తెలిపారు. మల్లేష్ ఆచూకీ తెలిసిన వారు వెంటనే జన్నారం పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జన్నా రం, దండేపల్లి ఎస్సైలు జి. ఉదయ్ కిరణ్, తహసీనుద్దీన్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ విద్యా
# ప్రమాణాల అధ్యయనం

- విజయవంతంగా ఫిన్లాండ్ యాత్ర ముగించుకున్న జన్నారం ఉపాధ్యాయులు..
- రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విదేశీ విద్యా పరిశీలనలో పాల్గొన్న మండల ఉపాధ్యాయులు
- ఫిన్లాండ్ విద్యా విధానాలు, బోధనా పద్ధతులపై అధ్యయనం చేసిన కమలాకర్, శ్రీనివాస్

**జన్నారం, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం):**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయికి పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విదేశీ విద్యా అధ్యయన యాత్ర విజయవంతంగా ముగిసింది. విదేశీ విద్యా విధానాలను పరిశీలించేందుకు ఈనెల 20 నుండి 24 వరకు ఫిన్లాండ్‌కు వెళ్లిన ఉపాధ్యాయుల బృందం తమ పర్యటనను పూర్తి చేసుకుని స్వదేశానికి తిరిగి వస్తున్నారు. ఈ బృందంలో జన్నారం మండలం నుండి ఇద్దరు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ దాముక కమలాకర్, అక్కపల్లిగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు జాజాల శ్రీనివాస్ ఈ ప్రతిష్టాత్మక యాత్రలో పాల్గొన్నారు. వీరు ఫిన్లాండ్‌లోని వివిధ విశ్వవిద్యాలయాలను సందర్శించి, అక్కడి విద్యావేత్తలతో చర్చలు జరిపారు. ఆ దేశంలో అనుసరిస్తున్న వినూత్న బోధనా పద్ధతులు, విద్యా నిర్వహణపై లోతైన వివరాలను సేకరించారు. యాత్ర ముగించుకుని వస్తున్న ఉపాధ్యాయులకు జన్నారం మండల కేంద్రంలో స్థానికులు ఘన స్వాగతం పలికారు. విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్, సామాజికవేత్తలు భూమాచారి, మామిడిపల్లి హరికృష్ణ, రేండ్లగూడ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వి. రవిచారి, ప్రధాన కార్యదర్శి బండోజు లక్ష్మీనర్సయ్య తదితరులు వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# కాసిపేట-1 గనిలో మ్యాన్ రైడింగ్ వ్యవస్థ ప్రారంభం

- కార్మికుల శ్రమను తగ్గించేలా కొత్త చైర్ లిఫ్టింగ్ సిస్టమ్
- చైర్ లిఫ్టింగ్ సిస్టమ్‌తో సులభతరమైన పని ప్రదేశానికి చేరుకోవడం సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని పేర్కొన్న డైరెక్టర్ వెంకటేశ్వర్లు
- నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి ప్రాధాన్యత ఇవ్వాలి..

**మందమర్రి, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం):**

సింగరేణి సంస్థ పరిధిలోని మందమర్రి ఏరియా, కాసిపేట-1 గనిలో కార్మికుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన 'మ్యాన్ రైడింగ్ చైర్ లిఫ్టింగ్ సిస్టమ్'ను డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రారంభించారు. ఈ కొత్త వ్యవస్థ అందుబాటులోకి రావడంతో, ఇకపై కార్మికులు సుదీర్ఘ దూరం నడవాల్సిన అవసరం లేకుండా, సులభంగా తమ పని ప్రదేశానికి చేరుకునే అవకాశం కలుగుతుంది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కాసిపేట గనిలో నాణ్యమైన బొగ్గు నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, వాటిని వెలికితీయడంలో కార్మికులు తమ వంతు కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా యువ కార్మికులు సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని, సంస్థ ఆర్థికంగా పురోగమిస్తేనే రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని ఆయన గుర్తు చేశారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ మాట్లాడుతూ.. కాసిపేట గని భవిష్యత్తు ఎంతో ఆశాజనకంగా ఉందని, ఇక్కడి కార్మికులు అంకితభావంతో పనిచేస్తారని కొనియాడారు. గని విస్తరణ కోసం భూసేకరణ పనులు జరుగుతున్నాయని, అలాగే చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధికి సైతం నిధులు కేటాయిస్తున్నామని వెల్లడించారు. బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్ మాట్లాడుతూ.. గనిలో ఆధునిక వసతుల కల్పనలో డైరెక్టర్ గారి చొరవ అభినందనీయమని, నూతన ఎస్‌డీఎల్‌లు (ాణూ), భద్రతా పరికరాలు అందించాలని కోరారు. ఏజెంట్ రాంబాబు మాట్లాడుతూ..



రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ సతీష్, ఏరియా అధికారులు, యూనియన్ నాయకులు, గని సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర రాజకీయాల్లో మరికొన్ని గంటల్లో కొత్త అధ్యాయం మొదలుకావోతోంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీని ప్రకటించేందుకు రెడీ అయ్యారు. శనివారం మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో జరగనున్న భారీ బహిరంగ సభలో పార్టీ జెండా, ఎజెండాను ఆవిష్కరించనున్నారు. పార్టీ ఆవిర్భావానికి సంబంధించి ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. కవిత సొంత పార్టీతో ప్రజల్లోకి వస్తుండటం రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి మార్పులకు దారితీస్తుందో చూడాలి. ఇక సభలో కవిత ఎలాంటి కీలక ప్రకటనలు చేయబోతున్నారో అనే ఉత్కంఠ రాష్ట్ర వ్యాప్తంగా నెలకొంది. ఇప్పటికే కవిత "ప్రశ్నిస్తాం.. పోరాడుతాం.. పరిష్కరిస్తం.." అంటూ తమ వైఖరిని వెల్లడించిన విషయం తెలిసిందే.



## తెలంగాణ భవిష్యత్ మార్చే దారి దీపంలా..

కవిత తన రాజకీయ లక్ష్యం విషయంలో స్పష్టతతో ఉన్నారు. ఆమె వేస్తున్న ప్రతీ అడుగు, ఎక్కుపెడుతున్న ప్రతి విమర్శ భవిష్యత్ రాజకీయం వైపు సాగుతున్నాయి. తాను పెట్టబోయే కొత్త పార్టీతో తెలంగాణ గడ్డకు కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను పరిచయం చేస్తామని, ప్రశ్నించడం, పోరాడడడం, పరిష్కరించడమే తమపంథా అంటూ కవిత చెబుతూ వస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీని వీడిన నాటి నుంచి అణచివేతపై ధిక్కార స్వరాన్ని వినిపిస్తూ, తెలంగాణ భవిష్యత్తును మార్చే దిక్సూచిగా కవిత నిలుస్తున్నారు. 'సర్వోదయ తెలంగాణ' నిర్మాణమే ధ్యేయమంటూ.. నైతిక విలువల గల శక్తులను ఏకం చేస్తున్నారు. తాను పెట్టేబోయే పార్టీ రాష్ట్ర ప్రాంతీయ పార్టీగా, ప్రతి ఒక్కరి ఇంటి పార్టీగా ఉంటుందని, తెలంగాణ భవిష్యత్ ను మార్చే దారి దీపంలా జాగృతి పార్టీ ఉంటుందని చెప్పుకొచ్చిన విషయం తెలిసిందే.

## శివంగిల కొట్లాడుతూ..

కల్వకుంట్ల కవిత ఉద్యమం నాటి నుంచి శివంగిలా కొట్లాడుతూ వస్తోంది. బీఆర్ఎస్ లో తనకు ఎదురైన వివక్ష, అన్యాయాన్ని ఎదిరించి నిలిచింది. పార్టీ నుంచి బయటకు పంపినా కుంగిపోకుండా, రాష్ట్రంలో బలహీనపడిన ప్రతిపక్ష పాత్రను తన భుజంపై వేసుకొని.. ప్రభుత్వ తప్పిదాలను, అన్యాయాలను నిలదీస్తూ ప్రజలకు అండగా ఉంటూ వచ్చారు. ఎక్కడా తలవంచకుండా... తెలంగాణ ప్రజల కోసం కొత్త రాజకీయ శక్తిగా ఎదిగేందుకు ఆమె అడుగులు వేశారు. ఎన్ని కుట్రలు జరిగినా, ప్రజల కోసం పక్కగా నిలబడతాననే మాటకు కట్టుబడి ముందుకుసాగుతున్నారు. తెలంగాణ అస్తిత్వమే పునాదిగా, అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఈ పార్టీ పని చేయనుందని కవిత చెబుతున్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూనే, మారుతున్న కాలానికి అనుగుణంగా తెలంగాణను మరింత ముందుకు తీసుకువెళ్లడమే తమ ఉద్దేశమని అంటున్నారు. కేవలం ఒక ప్రాంతానికో, వర్గానికో పరిమితం కాకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యేలా కార్యాచరణ రూపొందించారు.

## అన్యాయంపై స్పందిస్తూ..

అధికార కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని, రాష్ట్రంలో అసలైన ప్రతిపక్ష పాత్రను పోషించాలని కవిత భావిస్తున్నారు. అలాగే రాజకీయాల్లో బంధుత్వాలు ఉండవు.. కేవలం బాధ్యతలే ఉంటాయనే సంకేతాన్ని కవిత ఇప్పటికే ఇచ్చారు. కేసీఆర్ అనుసరించిన కొన్ని విధానాలను ఆమె బహిరంగంగానే తప్పుపట్టారు. తాను బీఆర్ఎస్ బీ-టీమ్ కాదనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించారు. ఆవిర్భావ సభ తర్వాత ఆమె చేపట్టబోయే కార్యక్రమాలు సైతం బీఆర్ఎస్ కంచుకోటలుగా ఉన్న జిల్లాల్లోనే ఎక్కువగా ఉండేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. నియోజకవర్గాల వారీగా బలమైన కేడర్‌ను నిర్మించేందుకు ఇప్పటికే కవిత తన మద్దతుదారులతో చర్చలు జరిపారు.

## 25న పార్టీ ప్రకటన..


- తెలంగాణ అస్తిత్వమే పునాదిగా..
- సర్వోదయ తెలంగాణే లక్ష్యంగా అడుగులు
- యువతరానికి ఆశా దీపం కానున్న కొత్త పార్టీ
- ప్రశ్నించడం., పోరాటం., పరిష్కారమే లక్ష్యం..
- కొత్త నెత్తురు.. కొత్త రాజకీయాలంటూ గతంలోనే ప్రకటన..
- అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యేలా కార్యాచరణ
- స్టేట్ పాలిటిక్స్ లో తీవ్ర ఉత్కంఠ

# కలబడే.. నిలబడే..

## ధీరత్వానికి ప్రతీక కవిత..

## జాగృతి నుంచి.. నేటి వరకు..

మలిదశ ఉద్యమ సమయంలో 2006లో అమెరికా దేశం నుంచి తిరిగి వచ్చిన కల్వకుంట్ల కవిత అదే ఏడాది తెలంగాణ జాగృతి సంస్థను ఏర్పాటు చేశారు. బతుకమ్మతో ఊరూరా తిరిగి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. రాష్ట్రం ఆవిర్భవించాక 2014లో నిజామాబాద్ నుంచి ఎంపీగా గెలిచారు. 2019లో మాత్రం ఓటమి చవిచూశారు. 2020లో నిజామాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2022లోనూ అక్కడి నుంచే మరోసారి ప్రాతినిధ్యం వహించారు. 2024లో కవిత లిక్కర్ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థలు అరెస్టు చేశాయి. దాదాపు 5 నెలల పాటు కవిత జైలు జీవితం గడిపారు. 2024 ఆగస్టు 27న బెయిల్ పై విడుదలయ్యారు. 2025 మేలో కేసీఆర్ కు ఆమె రాసిన లేఖ లీక్ కావడం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఈ క్రమంలో ఆమె అమెరికా నుంచి తిరిగి వచ్చాక 'కేసీఆర్ దేవుడే.. ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయి..' అంటూ మాట్లాడడం పార్టీతో పాటు రాష్ట్రంలోనే తీవ్ర కలకలం రేపాయి. అప్పటినుంచి కవితకు బీఆర్ఎస్ కు మధ్య గ్యాప్ పెరుగుతూ వచ్చింది. 2025 మే 31న తెలంగాణ జాగృతి కొత్త కార్యాలయం ప్రారంభించారు. సెప్టెంబర్ 1న హరీష్ రావు, సంతోష్ రావు లక్ష్యంగా తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో ఆమెను మరుసటి రోజు పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. వెంటనే పార్టీ సభ్యత్వంతో పాటు ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన ఆమె జాగృతి ద్వారా 'జనం బాట' పట్టారు. ఈ క్రమంలోనే ఈనెల 25న కొత్త పార్టీ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.



## ముస్తాబైన సభాప్రాంగణం..

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్‌లో జరగనున్న భారీ బహిరంగ సభా ప్రాంగణంలో భారీ కటౌట్లు, తోరణాలపై తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా గోల్కొండ కోట, కాకతీయ తోరణం డిజైన్లతో ముస్తాబైంది. 25వ తేదీ ఉదయం 10 గంటలకు ఈ ఆవిర్భావ సభ ప్రారంభం కానుంది. సిరిసిల్ల, గజ్వేల్, సిద్దిపేట వంటి నియోజకవర్గాల నుంచి జాగృతి కార్యకర్తలు పాదయాత్రగా సభా ప్రాంగణానికి చేరుకుంటున్నారు. ఇక సభా ప్రాంగణం వద్ద 'తెలంగాణ ప్రజా వికాస్ సమితి' (టీపీవీఎస్ ) పేరుతో బ్యానర్లు, ఫ్లెక్సీలు వెలిశాయి. దీంతో ఈ పేరుతోనే ఆమె పార్టీని ప్రకటిస్తారన్న చర్చ జోరందుకుంది.





# అడుగంటిన వాగులు

- గోదారి.. ఎడారి.. తడికి తండ్లాట
- ఎండలు ముదరడంతో ఎండుతున్న పంటలు
- సాగు నీటికి అరిగోస పడుతున్న అన్నదాతలు
- పంటలను కాపాడుకోవడానికి రైతుల గోస
- పిచ్చిమొక్కలతో నిండిన కాలువలు, తూములు
- పని చేయని వ్యవసాయ బోర్లు..
- స్వచ్ఛందంగా డబ్బులు వేసుకొని నీటి కోసం కాలువలు తవ్వుకుంటున్న రైతులు
- పంటలకు సరిపడా నీళ్లు అందక పశువులకు గ్రాసంగా మారుతున్న పంటలు

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా సాగునీటి కష్టాలు మొదలయ్యాయి. వేసవి ఎండలు దంచికొడుతుండడంతో సాగుకు నీరు అందక పంటలు వట్టిపోతున్నాయి. నిన్న మొన్నటి వరకు నిండుకుండలా ప్రవహించిన గోదావరి.. ప్రస్తుతం నీళ్లు లేక వట్టిపోయింది. దీంతో పంటలకు నీరు అందించేందుకు రైతులు అవస్థలు పడుతున్నారు.** మంచిర్యాల జిల్లాలో గోదావరి పక్కనే ఉన్న సీతారాంపల్లి, తాళ్లపల్లి గ్రామాల రైతులు సాగు నీటి కోసం భగీరథయత్నం చేస్తున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌కు దిగువన ఉన్న సుందిళ్ల బ్యారేజ్‌లో నీళ్లు ఆపితే.. మంచిర్యాల గోదావరి నిండు కండులా ఉండేది. దీంతో సీతారాంపల్లి, తాళ్లపల్లి గ్రామాల్లో దాదాపు కొన్ని వందల ఎకరాలకు సాగునీరు అందేది. ఎక్కడో మేడిగడ్డ కుంగిందని సుందిళ్లలోనూ నీళ్లను ఆపకుండా దిగువకు వదిలేస్తుండడంతో రెండేళ్లుగా మంచిర్యాల గోదావరిలో నీరు లేకుండా పోయింది. దీంతో ఎల్లంపల్లి నుంచి పాయలా వచ్చే కొద్దిపాటి నీటిని ఒడిసిపట్టి పంటలను కాడుకునేందుకు రైతులు నడుంబిగించారు.





**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి):** ఎండల తీవ్రతతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రైతాంగం అల్లాడుతోంది. వేసవి ప్రారంభంలోనే పాదరసం స్థాయిలు పెరగడంతో, సాగునీటి వనరులు అడుగంటిపోతున్నాయి. ఒకప్పుడు నిండుకుండలా కళకళలాడిన గోదావరి నది, ఇప్పుడు నీటి చుక్క లేక వెలవెలబోతోంది. దీంతో పంటలను కాపాడుకునేందుకు రైతులు ప్రాణాలకు తెగించి పోరాడుతున్నారు. మంచిర్యాల జిల్లాలో పరిస్థితి దయనీయంగా ఉంది. గోదావరి గట్టునే ఉన్న సీతారాంపల్లి, తాళ్లపల్లి గ్రామాల రైతులు సాగునీటి కోసం సాగిస్తున్న పోరాటం అందరినీ ఆలోచింపజేస్తోంది. గత రెండేళ్లుగా దిగువ ప్రాంతానికి నీటిని విడుదల చేస్తున్న నేపథ్యంలో గోదావరిలో నీటి లభ్యత గణనీయంగా తగ్గింది. ఫలితంగా పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయి. చేసేది లేక, సుమారు 40 మంది రైతులు ఏకమయ్యారు. ఎకరానికి రూ. 1,500 చొప్పున చందాలు వేసుకుని, తమ సొంత డబ్బులతో దాదాపు కిలో మీటరున్నర దూరం జేసీబీతో కాల్వను తవ్వుకున్నారు. ఎల్లంపల్లి నుంచి వచ్చే కొద్దిపాటి నీటిని ఈ కాల్వ ద్వారా మళ్లించి, మోటార్ల సహాయంతో పొలాలకు పారించుకుంటున్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యు) మండలంలోని రాఘాపూర్ చెరువు పరిస్థితి కూడా అంతే. ఈ ప్రాంత రైతులు యాసంగి సాగుకు ఈ చెరువుపైనే ఆధారపడతారు. అయితే, ఈసారి వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో చెరువులోకి నీరు చేరలేదు. ఫలితంగా గతంలో 1,000 ఎకరాల్లో సాగు చేసే రైతులు, ఈసారి 200 ఎకరాలకే పరిమితమయ్యారు. అందులో కూడా నీరు అందక పంటలు ఎండిపోవడంతో, వాటిని పశువులకు మేతగా వదిలేయాల్సిన దుస్థితి ఏర్పడింది. గతేడాది వరకు వేసవిలోనూ నీటితో నిండుగా ఉన్న ఈ చెరువు, నేడు అడుగంటిపోయి బేసిన్ మాదిరిగా మారింది. ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలంలోని చంద్రపల్లి గ్రామంలో ఆయకట్టు రైతుల పరిస్థితి మరీ దారుణం. మండలంలోని పీపీ రావు ప్రాజెక్టులో నీళ్లు పుష్కలంగా ఉన్నప్పటికీ, అవి ఆయకట్టుకు అందడం లేదు. దీనికి ప్రధాన కారణం డీ-3 కెనాల్ నిర్వహణ లోపమేనని రైతులు ఆరోపిస్తున్నారు. కెనాల్లో పిచ్చి మొక్కలు మొలవడం, తూములు దెబ్బతినడంతో, రైతులకు అందాల్సిన నీరు వృథాగా ఎర్రవాగులో కలిసిపోతోంది. ప్రాజెక్టులో నీళ్లున్నా, మా పొలాలకు మాత్రం అందని ద్రాక్షలా ఉన్నాయి. నీటి పారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం మా పాలిట శాపంగా మారింది అని చంద్రపల్లి రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఇప్పుడే పరిస్థితి ఎలా ఉంటే ముందు ముందు పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే, రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత పెరిగితే పంటల పరిస్థితి ఏంటని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, కెనాల్‌లను బాగు చేయడంతో పాటు నీటి పంపిణీని పర్యవేక్షించాలని రైతులు వేడుకుంటున్నారు.

---



# కరివేపాకు తింటే ఎంతో ఆరోగ్యం

**» జుట్టు రాలడానికి ఇది అద్భుత నివారణ**

కరివేపాకు, సుగంధభరితమైన ఆకుకూర, భారతీయ వంటకాలలో ఒక ముఖ్యమైన పదార్థం. ఇది ఆహారానికి రుచిని ఇవ్వడమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంది. కరివేపాకులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. కరివేపాకు నీటిని ఖాళీ కడుపుతో తాగడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి..

**జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది :**
ఖాళీ కడుపుతో కరివేపాకు నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కరివేపాకులో జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపించే గుణాలు ఉన్నాయి. ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. మలబద్ధకం, వికారం, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. కరివేపాకులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది, ఇది మలబద్ధకాన్ని నివారించడానికి , ప్రేగు కదలికలను మెరుగుపరచడానికి సహాయపడుతుంది.

**శరీరాన్ని డీటాక్సిఫై చేస్తుంది :**
కరివేపాకు నీరు సహజమైన డీటాక్సిఫైయర్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలోని టాక్సిన్స్‌ను తొలగించడానికి సహాయపడుతుంది , రక్తాన్ని శుద్ధి చేస్తుంది. కరివేపాకులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి, కణాలను నష్టం నుండి రక్షించడానికి సహాయపడతాయి. శరీరాన్ని డీటాక్సిఫై చేయడం వల్ల చర్మం ఆరోగ్యం మెరుగుపడుతుంది, రోగనిరోధక శక్తి పెరుగుతుంది మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుంది.

**జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది :**
కరివేపాకు నీరు జుట్టు ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఇది జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి, జుట్టు రాలడాన్ని తగ్గించడానికి, జుట్టును బలంగా , ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. కరివేపాకులో జుట్టు పెరుగుదలకు అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది జుట్టు కుదుళ్లను బలపరుస్తుంది, జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. కరివేపాకు నీరు తెల్ల జుట్టును నివారించడానికి కూడా సహాయపడుతుంది.



# హోరెత్తిన ఆర్టీసీ నిరసన



- ఆదిలాబాద్‌లో ఉద్రిక్తత పరిస్థితి..
- మూడో రోజుకు చేరిన సమ్మె
- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్
- నిరసనకారులపై పోలీసుల ఆంక్షలు
- బీజేపీ నేత శరత్ అరెస్టుతో ఉద్రిక్త పరిస్థితులు
- ఆర్టీసీ డ్రైవర్ ఆత్మబలిదానంపై కార్మికుల నివాళి
- బాధిత కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కార్మిక సంఘాల డిమాండ్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయాలనే ప్రధాన డిమాండ్‌తో ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె శుక్రవారం మూడవ రోజుకు చేరుకుంది.ఆదిలాబాద్ బస్టాండ్ నుంచి పట్టణ పురవీధుల గుండా కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు. బస్ డిపో ఎదుట ధర్నా చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత, పెండింగ్ ఏరియర్స్, పీఆర్సీ అమలు అంశాలపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.

**పోలీసులతో ఉద్రిక్తత బీజేపీ నేతల అరెస్ట్..**

నిరసనలో భాగంగా కార్మికులు వంటావార్పు చేపట్టేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది.డీఎస్పీ జీవన్ రెడ్డి నేతృత్వంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి నిరసన కార్యక్రమాలకు అనుమతి లేదంటూ వారిని నిలువరించారు.దీంతో పోలీసులు, కార్మికుల మధ్య తోపులాట చోటుచేసుకుంది.ఈ ఘటనలో పలువురు ఆర్టీసీ కార్మికులకు స్వల్ప గాయాలు అయ్యాయి. ఆందోళనకు మద్దతుగా వచ్చిన బీజేపీ నేత పాయల్ శరత్,కౌన్సిలర్లను పోలీసులు బలవంతంగా వాహనంలో ఎక్కించేందుకు ప్రయత్నించగా కార్మికులు, బీజేపీ నాయకులు అడ్డుకున్నారు.అనంతరం పాయల్ శరత్‌తో పాటు పలువురు నేతలను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. భోజనం పెట్టేందుకు వస్తే అక్రమంగా అరెస్టు చేస్తారా అని నేతలు మండిపడ్డారు.

**కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్...**

వరంగల్ జిల్లా నర్సంపేటలో ఆత్మబలిదానం చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్‌కు ఆదిలాబాద్ కార్మికులు ఘన నివాళులు అర్పించారు.ఆయన చిత్రపటంతో ర్యాలీ నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలపై స్పష్టత లేకపోవడం,సమస్యల పరిష్కారంలో ఆలస్యం చేయడం వల్లే శంకర్ మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడంతో పాటు రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం దిగివచ్చి అన్ని డిమాండ్లను పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు.

# ట్రాన్స్‌ఫార్మర్లే లక్ష్యంగా కాపర్ దొంగల ముఠా



- సాగునీటికి రైతుల తిప్పలు..
- భీమిని మండలంలో పెట్రేగిపోతున్న ముఠా
- వడ్ల పంట పూత దశలో ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం..
- ఆవేదనలో అన్నదాతలు
- గతంలోనూ పలుమార్లు చోరీలు
- నిందితులను పట్టుకోవడంలో అధికారుల విఫలం

**భీమిని, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లే టార్గెట్ చేస్తూ కాపర్ రాగి వైర్ చోరీలకు పాల్పడుతున్నారు. పంటలకు బోర్ల నుంచి సాగు నీరు అందించేందుకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లకు లక్షల రూపాయలు వెచ్చించి రైతులు విద్యుత్ కనెక్షన్లను పొందుతున్నారు. మార్కెట్లో కాపర్ (రాగి) తీగకు మంచి డిమాండ్ ఉండడంతో ట్రాన్స్ ఫార్మర్ల అపరిచిత వ్యక్తులు లక్ష్యంగా పెట్టుకొని కాపర్ వైర్ దొంగతనాలకు తెరలేపడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. మంచిర్యాల జిల్లా భీమిని మండలం వాడాల గ్రామంలో గురువారం అర్ధ రాత్రి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ధ్వంసం చేసి కాపర్ వైర్ ను దొంగలించిన ఘటన వెలుగు చూసింది. మండలంలోని వాడాల గ్రామానికి చెందిన సంతోష్ అనే రైతు పంట పొలం వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లోని కాపర్ వైరును దొంగిలించారు. ఉదయం వేళ పంటకు నీరు అందించేందుకు వెళ్లిన రైతు ధ్వంసం చేసి ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ని గమనించి ఆశ్చర్యపోయాడు. కాపర్ వైరు దొంగతనానికి పాల్పడినట్లు రైతు గుర్తించాడు. రబీ వరి పంట సాగుకు బోరు నుండి సాగు నీటిని వదిలేందుకు వెళ్లిన రైతు కన్నీటి పర్యంతమయ్యాడు. అర్ధరాత్రి విద్యుత్ స్తంభం ట్రాన్స్ ఫార్మర్ కి బిగించిన వైర్లను చాకచక్యంగా కత్తిరించి కాపర్ వైర్ ను దొంగిలించుకుపోనట్లు రైతు వాపోయాడు. వరి పంట పూత, కాత సమయంలోనే విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌లోని రాగి తీగను దొంగలు తీసుకువెళ్లడం ఆరైతు ఇబ్బంది కలిగించింది. విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపాడు.

**గతంలో రెండు చోట్ల చోరీ..**

మార్కెట్లో కాపర్ వైర్ కు రూ.1500 వరకు ధర పలుకుతుండడంతో చోరీకి కాదేది అనర్హం అన్నట్టు కాపర్ దొంగలు పెట్రేగిపోతున్నారు. మండలంలో వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌లను ధ్వంసం చేస్తున్నారు. అందులోని విలువైన కాపర్ రాగి వైరను చోరీ చేస్తున్నారు. గత సంవత్సరం మండలంలోని బిట్టురుపల్లికి చెందిన ఎలుక.బాపు అనే రైతు ట్రాన్స్ ఫార్మర్ ను ధ్వంసం చేసి కాపర్ వైర్ ను తీసుకెళ్లారు. కేస్లాపూర్ గ్రామంలోని చల్లూరి. శంకరయ్య అనే రైతు పంట చేనులో ట్రాన్స్ ఫార్మర్ నుంచి కాపర్ వైర్ ను మూడు సార్లు దొంగిలించుకుపోయారు. ఇలాంటి ఘటనలే మళ్లీ చోటు చేసుకోవడంతో వ్యవసాయ రైతులు తీవ్ర ఇబ్బందులకు లోన అవుతున్నారు. అంతేకాకుండా మండల పరిషత్ అభివృద్ధి పక్కన ఉన్న బీఎస్ ఎన్ఎల్ టవర్లకు ఉన్న విలువైన కాపర్ వైర్ ను చోరీ చేయడం అధికారులను సైతం విస్మయానికి గురిచేసింది. మరి కాపర్ వైర్ దొంగల ముఠాను పట్టుకునేది ఎవరనే సందేహాలు మండల ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి.

## ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు

**తలమడుగు, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

ఓ ఉపాధ్యాయుడు విద్యార్థినుల తో అసభ్యంగా ప్రవర్తించాడు. ఎస్సై రాధిక తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఓ పాఠశాల ఉపాధ్యాయుడు సుకుమార్ విద్యా ర్థినులను అనుచితంగా తాకడంతో వారి తల్లి దండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. అతడిని అదుపు లోకి తీసుకుని రిమాండ్ కు తరలించారు. కాగా, సదరు ఉపాధ్యాయుడిపై గతంలోనూ ఇలాంటి ఆరోపణలున్నట్లు సమాచారం.

## భైంసాలో వృద్ధుడి ఆత్మహత్య

**ముథోల్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని భట్టిగల్లికి చెందిన అనంత్వార్ ఆనంద్ రావు (76) శుక్రవారం ఆ త్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై నాగభూషణం తెలిపిన వివరాల ప్రకారం.. ఆనందారావు గతంలో మూర్ఛవ్యాధితో బాధపడేవాడు. ఇటీవల మద్యానికి బానిస కాగా, వ్యాధి తిరగబెట్టింది. దీంతో మనస్తాపం చెంది శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో విషపదార్థం తీసుకున్నాడు. అపస్మారకస్థితిలో ఉండడం గమనించిన కుటుంబ సభ్యులు ఏరియా స్పత్రికి తరలించగాచికిత్స పొందుతూ మృతి చెందాడు.

## కుక్కల దాడిలో బాలుడికి గాయాలు

**ముథోల్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

వీధి కుక్కలు మరోసారి బీభత్సం సృష్టించాయి. శుక్రవారం సయ్యద్ అసద్ ఆరుబయట ఆడుకుంటున్న చిన్నారి పై ఒక్కసారిగా దాడి చేశాయి. బాలుడి అరుపులు విన్న తల్లిదండ్రులు కుక్కలను తరిమికొట్టారు. బాలుడి ఒంట పై గాయాలు కాగా, బాసరలోని ఆస్పత్రికి తరలించారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి



- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వీ. నరేందర్‌రెడ్డి
- అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు, బహుమతుల అందజేత

**మంచిర్యాల, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, అప్పుడే ఉన్నత శిఖరాలను చేరుకోగలరని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మంచిర్యాలలోని అల్ఫోర్స్ జూనియర్ కాలేజీలో ఇంటర్ ఫస్టియర్, సెకండ్ ఇయర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రుల సమక్షంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఇంటర్, ఐఐటీ మెయిన్స్, సీబీఎస్ఈ, తదితర పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయని, మే-లో మరిన్ని పరీక్షల ఫలితాలు వస్తాయని, పరీక్ష ఏదైనా ఉత్తమ ఫలితాలు అల్ఫోర్స్ కాలేజీవేనని అన్నారు. ఆంధ్రా కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా తెలంగాణ రాష్ట్రంలో అల్ఫోర్స్ విద్యాసంస్థలు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధిస్తున్నాయని, మంచిర్యాల జిల్లా నుంచి ర్యాంకులు సాధించడం చాలా ఆనందంగా ఉన్నదన్నారు. తమ కాలేజీలో చదివిన విద్యార్థులు ఎంపీసీలో 996, బైపీసీలో 995 మార్కులు సాధించారని, ఫస్టియర్‌లో 470 మార్కులకుగాను 468 మార్కులు, బైపీసీలో 440 మార్కులకుగాను 438 మార్కులు సాధించారన్నారు. ఆర్ట్స్, కామర్స్‌లో కూడా 500 మార్కులకు 983, 486 మార్కులు వచ్చాయని అన్నారు. ఎంసెట్, నీట్, ఐఐటీలలో కూడా విద్యార్థులు రాణిస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యంత అనుభవమున్న ఫ్యాకల్టీ మంచిర్యాలలో ఉన్నదని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలను సొంతం చేసుకుంటామని పేర్కొన్నారు. మంచిర్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డులోగల అల్ఫోర్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. యూకేజీ పూర్తిచేసుకుని ఒకటో తరగతిలోకి ప్రవేశిస్తున్న 34మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వీ నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రిన్సిపాల్ రాజమణి, బోధనా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కలను నిజం చేస్తున్న ప్రజా ప్రభుత్వం



- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- ఉట్నూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే
- ప్రతీ పేద కుటుంబానికి ఆత్మగౌరవంతో కూడిన గూడు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టీకరణ
- సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరవేయాలని అధికారులు, నాయకులకు ఎమ్మెల్యే ఆదేశం..



**ఉట్నూర్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం):**
పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు పెద్దన్నలా అండగా ఉంటుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండలం చాందూరి, నాగపూర్ గ్రామాల్లోనూ, అలాగే ఉట్నూర్ మండల కేంద్రంలోని ఫకీర్ గట్టా ప్రాంతంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మించిన నూతన గృహాల గృహప్రవేశాలను ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడి ఆకాంక్షలు నెరవేరుతున్నాయని అన్నారు. కేవలం గృహ నిర్మాణం మాత్రమే కాకుండా, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించడం వంటి కార్యక్రమాల ద్వారా సామాజిక సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు సహా అన్ని సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలని, ఈ ప్రక్రియలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పథకాల వల్ల కలుగుతున్న ప్రయోజనాలను ప్రజలకు ఎప్పటికప్పుడు వివరించి, ప్రభుత్వ లక్ష్యాన్ని సాకారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి



- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కోరిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి
- ఉట్నూర్-ఆసిఫాబాద్ రహదారి బిల్లులు, కెరమెరి, లక్మాపూర్ వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి...
- ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థులకు వారానికోసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్‌కు విన్నపం..
- కోటపరం దోలి జంగుబాయి దేవస్థాన కమిటీకి రావాల్సిన రూ.10 లక్షల బకాయిలను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం):**
ఆసిఫాబాద్ నియోజకవర్గ అభివృద్ధిని వేగవంతం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న కీలకమైన పనుల కోసం నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా ఉట్నూర్–ఆసిఫాబాద్ రహదారి పనులకు సంబంధించి కాంట్రాక్టర్‌కు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, అలాగే కెరమెరి మరియు లక్మాపూర్ వద్ద అసంపూర్తిగా నిలిచిపోయిన వంతెనల నిర్మాణాల కోసం నిధులను విడుదల చేయాలని ఆమె మంత్రిని కోరారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని విన్నవించారు. పాఠశాలలకు సమీపంలో ఉన్న పీహెచ్‌సీ వైద్యులు, ప్రతి వారం పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు క్రమ తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించేలా ఆదేశాలివ్వాలని ఆమె కోరారు. అలాగే, కెరమెరి మండలం కోటపరం దోలి జంగుబాయి దేవస్థానం కమిటీకి 2024 సంవత్సరానికి సంబంధించి రావాల్సిన రూ. 10 లక్షల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## వేసవి క్రీడా శిబిరాలను పకడ్బందీగా నిర్వహించాలి

### ఐటీడీఏ డీడీ అంబాజీ

**ఉట్నూర్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం)**
ఐటీడీఏ ఆధ్వర్యంలో ఈనెల 25 నుంచి మే9 వరకు ఉట్నూర్ నిర్వహించే వేసవి క్రీడా శిక్షణ శిబి రాలను పకడ్బందీగా నిర్వహించాలని గిరిజన సంక్షేమ శాఖ డీడీ అంబాజీ అన్నారు. శుక్రవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉట్నూర్ క్రీడా పాఠశాలలో 120 మంది బాలబాలికలకు హాకీ, చెస్, కబడ్డీ, ఖో.. ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడాంశాలలో శిక్షణ ఇస్తారన్నారు. ఉట్నూర్ లోని వికాసం, ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలల్లో 100 మంది చొప్పున బాలబాలికలు కుట్లు, అల్లికలు, టైలరింగ్, కంప్యూటర్, నృత్యం, పాటలు, చిత్ర లేఖనం, ఎంబ్రాయిడరీ, ఆర్ట్, క్రాఫ్ట్, సాంస్కృతిక అంశాలలో శిక్షణనిస్తారని తెలిపారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు తరగతులు జరుగుతాయని, ఈ వేసవి ఎండల కారణంగా తాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటు ఉంచాలని సూచిం చారు. శిక్షణ పొందే విద్యార్థులకు భోజన, వసతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఈఓ గోడం చందన్, ఎటిడిఓ సదానందాం, జిల్లా గిరిజన క్రీడల అధికారి కె. పార్థసారథి, పీడీ లు హేమంత్, తదితరులు పాల్గొన్నారు.



## డీసీసీబీ సీఈఓ నియామక ప్రక్రియ ప్రారంభం

- అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించిన జిల్లా కలెక్టర్
- కలెక్టర్ రాజర్షి షా ఆధ్వర్యంలో డీసీసీబీ సీఈఓ అభ్యర్థుల ఎంపిక
- బ్యాంకింగ్‌లో అనుభవం, పరిపాలనా దక్షత కలిగిన అభ్యర్థుల పరిశీలన
- పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ, త్వరలోనే నియామక ఉత్తర్వులు జారీ
- నాబార్డ్, సహకార బ్యాంక్ అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు

**ఆదిలాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం):**
జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) నియామక ప్రక్రియలో భాగంగా, అర్హులైన అభ్యర్థులకు శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎంపిక ప్రక్రియలో బ్యాంకింగ్ రంగంలో విశేష అనుభవం, పరిపాలనా సామర్థ్యం కలిగిన అభ్యర్థుల నైపుణ్యాలను ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని రైతాంగానికి, సహకార సంఘాలకు డీసీసీబీ వెన్నెముక వంటిదని, ఈ బ్యాంకు సేవలను మరింత సమర్థవంతంగా, ప్రజలకు చేరవేయడంలో సీఈఓ పాత్ర కీలకమని పేర్కొన్నారు. బ్యాంకు కార్యకలాపాలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతోనే అత్యంత పారదర్శక పద్ధతిలో అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియలో రాష్ట్ర సహకార బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ వై.కె. రావు, నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీకాంత్ జాంబ్రే, చీఫ్ జనరల్ మేనేజర్ పి. మోహనయ్య పాల్గొన్నారు. ప్రక్రియ పూర్తికాగానే త్వరలోనే నియామక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

## రక్తదాన శిబిరాలు నిర్వహించాలి

**మందమర్రి, ఏప్రిల్ 24 (ప్రభాత సమాచారం):**
ప్రపంచ కార్మికుల ఐక్యతకు ప్రతీకగా నిలిచిన మేడే సందర్భంగా, కోల్‌బెల్ట్ ప్రాంతంలోని అన్ని కార్మిక సంఘాలు, ట్రేడ్ యూనియన్లు, వృత్తి సంఘాలు, కుల సంఘాలు మరియు కార్మిక నాయకులు రక్తదాన శిబిరాలను విస్తృతంగా నిర్వహించాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ శుక్రవారం పిలుపునిచ్చారు. ఈ ప్రాంతంలో తలసేమియా మరియు సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న అనేక మంది రోగులున్నారు. వీరికి ప్రతి 15 రోజులకు ఒకసారి రక్త మార్పిడి అవసరం అవుతోంది. ఉమ్మడి ఆది లాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలకు చెందిన రోగులు మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారు. మంచిర్యాల ప్రభు త్వ సాధారణ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు, డయా లసిస్ పేషెంట్లు, రక్తహీనతతో బాధపడుతున్న వారికి ఉచితంగా రక్తం అందించబడుతోంది. మంచిర్యాల, పెద్దపెల్లి జిల్లాల పరిధిలోని అన్ని కార్మిక సంఘాలు ముం దుకు వచ్చి మేడే సందర్భంగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలన్నారు.